మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 144 | కర్నూలు | శుక్రవారం జూన్ 20, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

## గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా: సీఎం చంద్రబాబు

అమరావతి: సత్తెనపల్లిలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఇవాళ(గురువారం) ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు రప్పా రప్పా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు సీఎం చంద్రబాబు.

ప్రజలను ఇబ్బంది పెడతారా..

ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని సీఎం చంద్రబాబు కోరారు.

ఇప్పుడు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారు..'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.


జగన్ హయాంలో ఎన్నో అరాచకాలు...'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు. రైతులను పరామర్శించేందుకు 40మందితో వెళ్తారా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.

మేము ఎందుకు భయపడతాం..'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహరిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన వెధవ పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. మీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడు విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ



మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే నీవు ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. 40 వేల మందిని పొదిలిలో నువ్వు ఎందుకు పోగేశావు. నువ్వు పొగాకు వేలం కేంద్రానికి 40 వేల మందిని ఎలా తీసుకెళ్తావు. కుప్పంలో జరిగిన సంఘటనకు నేను సిగ్గు పడుతున్నాను.శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. చంపడం కూడా సినిమాల్లో చూపిస్తారు... నేను బయట చంపుతానంటే ఎలా అని' సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

## యోగాపై ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ క్లాసెస్: చంద్రబాబు



అమరావతి, జూన్ 19: 11వ యోగా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (అఓ అప్త్రజీనిటతీజీఎజీఎబీ ఔజీతిటబీ) తెలిపారు. గురువారం యోగాంధ్రపై ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. యోగా జీవితంలో భాగం కావాలన్నారు. ఇది మనకు వారసత్వంగా వచ్చిన సంపద అని తెలిపారు. శస్త్ర చికిత్స కన్నా నివారణ మంచిదని.. యోగా కూడా అలాంటిదే అని అన్నారు. యోగాపై భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహిస్తామని చెప్పారు. యోగా నెలను డిక్లేర్ చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.యోగా కోసం 2 కోట్ల మందిని రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నామని.. కానీ 2.30 కోట్ల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. 120 శాతం లక్ష్యం సాధించామని చెప్పుకొచ్చారు. 88.71 శాతం మంది ప్రజలు యోగాలో పాల్గొంటున్నారని వెల్లడించారు. విశాఖలో ప్రపంచ యోగా దినోత్సవం పెద్ద ఈవెంట్‌గా నిర్వహించబోతున్నామని.. ఇది గిన్నిస్ బుక్‌లో ఎక్కబోతుందన్నారు. బాడీ ఫిట్‌నెస్‌కు, వ్యాధులు రాకుండా నిరోధించేందుకు యోగా ఉపయోగపడుతుందన్నారు. వ్యాధులు వస్తే మెడిసిన్స్ వాడటం, శస్త్ర చికిత్సలు చేయించుకోవడం మంచిది కాదన్నారు. గత నెల రోజులు నుంచి చేపట్టిన యోగా కార్యక్రమం బాగా జరిగిందన్నారు. దాదాపు 1 కోటి 77 లక్షల మంది వచ్చి యోగాలో పాల్గొన్నారని తెలిపారు.గ్రామ, మండల స్థాయిలో పెట్టిన శిబిరాల్లో అందరూ పాల్గొన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి అనుకున్న యోగ కార్యక్రమాలు లక్ష్యాన్ని మించి సాధించామన్నారు. రాష్ట్రంలో 1 లక్ష 29 వేల ప్రాంతాల్లో యోగా చేస్తున్నారన్నారు. విశాఖలో 26 కిలోమీటర్ల పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖలో 326 కంపార్ట్మెంట్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రివెంటివ్ హెల్త్‌కు యోగా చాలా బెస్ట్ మెడిసిన్ అని.. దీనిని అందరూ అలవర్చుకోవాలని సూచించారు.యోగా నిర్వహణకు యోగి 5 స్మార్ట్ మ్యాట్, యాప్ వచ్చిందన్నారు. మ్యాట్ టీచర్‌కు అసిస్టెంట్‌గా, విద్యార్థికి గైడ్‌లా పనిచేస్తుందని తెలిపారు. సీఎస్ఆర్ ద్వారా యోగాను జిల్లాల్లో ప్రోత్సహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు గిన్నిస్ బుక్ రికార్డుల కోసం కృషి చేస్తున్నామన్నారు. పెద్దసంఖ్యలో యోగాలో పాల్గొనడంలో రికార్డు సృష్టించబోతున్నామన్నారు. 3.50 లక్షల మందితో సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుందన్నారు. రేపు 108 నిమిషాల పాటు సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మొత్తం 22 వరల్డ్ బుక్ రికార్డుల కోసం కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మా ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవు



ఢిల్లీ: జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. ఇవాళ(గురువారం) ఢిల్లీలో మీడియాతో నారా లోకేష్ చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్‌బుక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవాన్ష్‌కి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి చేయాలన్న తపన వాళ్లందరిలో కనిపించిందని చెప్పారు మంత్రి నారా లోకేష్.


## బనకచర్ల వివాదం.. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్



న్యూఢిల్లీ, జూన్ 19: ఢిల్లీ కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు (గురువారం) భేటీ అయ్యారు. గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై ఫిర్యాదు చేయనున్నారు. బనకచర్ల విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా కట్టడి చేయాలని అని కోరనున్నారు. గోదావరి - బనకచర్ల లింకు ప్రాజెక్టుకు సంబంధించిన ఫీజుబులిటీ రిపోర్టును తక్షణమే తిరస్కరించాల్సిందిగా కేంద్ర మంత్రికి మంత్రి ఉత్తమ్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ సీఎం, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ అధికారులు, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి హాజరయ్యారు.కాగా.. తొలి నుంచి కూడా గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తూ వస్తోంది. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రికి వివరించనున్నారు. ఇటీవల కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రికి మంత్రి ఉత్తమ్ లేఖ రాశారు.

## ఇంగ్లీష్ మాట్లాడే వారు.. సిగ్గు పడే రోజులు ఎంతో దూరంలో లేవు

న్యూఢిల్లీ, జూన్ 19: కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడే వారు సిగ్గు పడే రోజులు రానున్నాయన్నారు. ఆ సమయం ఎంతో దూరంలో లేదని ఆయన వ్యాఖ్యానించారు. జాతి ఐక్యతకు భారతీయ భాషలే ఆత్మ వంటివన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఐఏఎస్ మాజీ అధికారి అశ్‌తోష్ అగ్నిహోత్రి రచించిన పుస్తకాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. దేశంలోని మన భాషలే.. మన సంస్కృతికి రత్నాలు అని అభివర్ణించారు.భాషలు లేకుంటే మనం భారతీయులమే కాదని ఆయన అభిప్రాయపడ్డారు. మన చరిత్ర, మన సంస్కృతి, మన ప్రాంతీయతను అర్థం చేసుకునేందుకు ఏ విదేశీ భాషకు సాధ్యం కాదని స్పష్టం చేశారు.



విదేశీ భాషలతో భారతీయ భావనను సంపూర్ణంగా అర్థం చేసుకోలేరన్నారు. మన భాషలతో కూడిన ఆత్మ గౌరవంతో మన దేశం ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.సివిల్ సర్వీసెస్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో మార్పు అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సాహిత్యాన్ని ప్రశంసించారు. ఇది సమాజానికి ఆత్మ వంటిదన్నారు. మన దేశం కటిక చీకటి యుగంలో మునిగిపోయినప్పుడు సైతం సాహిత్యం.. మన మతం, స్వేచ్ఛ, సంస్కృతి దీపాలను వెలిగించిందని అమిత్ షా గుర్తు చేశారు. ప్రభుత్వం మారినప్పుడు.. ఎవరూ దానిని వ్యతిరేకించరన్నారు. కానీ ఎవరైనా మన మతం, సంస్కృతి, సాహిత్యాన్ని తాకడానికి ప్రయత్నించినప్పుడు మాత్రం మన సమాజం వారిని ఎదుర్కొని ఓడించిందని గుర్తు చేశారు. అందుకే సాహిత్యం.. మన సమాజానికి ఆత్మ వంటిదని కేంద్ర మంత్రి అమిత్ షా విశ్లేషించారు.

## ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం

**కర్ఫ్యూ పరిస్థితుల మధ్య రెంటపాళ్ల పర్యటన**
**బాబుకు వెన్నుపోటు రాజకీయాలు తప్ప మరోటి తెలియవు**
**ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు మోసం**
**మ్యానిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి ప్రజల ముందే నిలదీస్తాం**
**మీడియా సమావేశంలో జగన్ వెల్లడి**



అమరావతి,జూన్19 : ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు,పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందన్నారు. గురువారం తాడే పల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్4న ప్రజలు, వైఎస్సార్‌పీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంతమైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు. అయినా కేసులు పెట్టారు. రైతుల సమస్యల గురించి ఎవరూ మాట్లాడకూడదు. సంఘీభావం తెలపకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు భయపడు తున్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY



# సంపాదకీయం

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్

జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది.. ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. అంతా కుదిరితే 2034 నుంచి సింగిల్ పోల్ ను వర్కవుట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై పెరిగిన స్పీడ్. భారత్ లో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒకే దేశం ఒకే ఎలక్షన్.. విషయంపై మోడీ ప్రభుత్వం చాలా సీరియస్ గానే వర్కవుట్ చేస్తోంది. మాటిమాటికీ ఎన్నికలు రావడం, ఏదో ఒక రాష్ట్రంలో, ఏదో ఒక ప్రాంతంలో పోలింగ్ తో ఎలక్షన్ కోడ్ లు, అభివృద్ధి ఆగడం ఇవన్నీ సమస్యలను పెంచుతోంది. ఇదంతా కాదు.. ఒకేసారి ఎలక్షన్ జరిపేస్తే.. ఇక ఐదేళ్ల దాకా ఆ జోలికి వెళ్లే పరిస్థితి ఉండదు. పాలన సాఫీగా చేసుకోవచ్చు అన్న ఆలోచనతో కేంద్రం ఉంది. ఇప్పటికే జమిలి బిల్లును గతేడాది డిసెంబర్ లో లోక్ సభ ముందుకు తీసుకొచ్చింది. మరింత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ జేపీసీకి పీపీ చౌదరి చీఫ్ గా ఉన్నారు. ఇటీవలే ఆయన కొన్ని విషయాలు షేర్ చేయడంతో జమిలి టైం దగ్గరపడిందన్న విషయాలు బయటికొచ్చాయి. దీంతో పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు. స్వాతంత్ర్యం వచ్చాక అటు లోక్ సభకు, ఇటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే ప్రభుత్వాలు కూలిపోవడం, రద్దవడం వంటి చర్యలతో మొత్తం ప్రాసెస్ మారిపోయింది. ఏదో ఒక ఏడాది.. ఏదో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు చాలా కామన్ అయ్యాయి. దీంతో ఎప్పుడు చూసినా భారత్ లో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. ఇది టిపికల్ గా మారిపోయిందన్న వాదనలు పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటి అన్ని రాష్ట్రాల్లో పర్యటించి రాష్ట్రపతికి రిపోర్ట్ కూడా సమర్పించింది. కాబట్టి ఇదంతా ముగిసిన చరిత్ర. మరి వాట్ నెక్స్? 2034లో జమిలికి ముహూర్తమన్న జేపీసీ ఛైర్మన్. 2034లో జమిలి ఎన్నికలకు దాదాపుగా ముహూర్తం ఖరారైనట్లే అని జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి అంటున్నారు. ఈలోపు పరిష్కరించాల్సిన సమస్యలు, రాజ్యాంగ సవరణలు, రాష్ట్రపతి నోటిఫై చేయడం, రాజకీయ నిర్ణయాలు, లాజిస్టికల్ ఇష్యూస్ ఇవన్నీ ఉన్నాయి. మరోవైపు రాష్ట్రాల్లో సంప్రదింపులు కూడా జరగాల్సి ఉంది. ఇప్పటికే కోవింద్ కమిటీ సంప్రదింపులు చేసి రిపోర్ట్ ఇచ్చినా.. జేపీసీ ఆధ్వర్యంలో మరోసారి సంప్రదింపులు జరుగుతున్నాయి. నిజానికి 2034కి ముందు జమిలి ప్రణాళిక అమలు చేయాలనుకున్నారు. అయితే చాలా సవాళ్లు దాటాల్సి ఉండడంతో 2034కి షిఫ్ట్ అయింది. ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన. పైగా ఈ జమిలి బిల్లు ఇంకా మార్పులు చేర్పుల దశలో ఉంది. అంతే కాదు.. ఈబిల్లులో పేర్కొన్న విషయం ప్రకారం చూస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన ఉంది. కొత్తగా ఎన్నికైన లోక్‌సభ తొలి సమావేశం సందర్భంగా రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి ఈ ఆర్టికల్ అనుమతిస్తుంది. కానీ ప్రస్తుత లోక్‌సభ మొదటి సమావేశం 2024లో ప్రారంభమవడంతో 2029లోనే చేయవచ్చు. రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడం కీలకం. అపాయింటెడ్ డేట్ రాష్ట్రపతి నోటిఫికేషన్ చేసిన తర్వాత, ఆ తర్వాత ఎన్నికైన రాష్ట్ర శాసనసభల పదవీకాలం 2029లో ప్రారంభమయ్యే లోక్‌సభ ఐదేళ్ల పదవీకాలానికి తగ్గట్లుగా మారుస్తారు. దీనర్థం ఏంటంటే.. అపాయింటెడ్ తేదీ తర్వాత ఎన్నికైన ఏ రాష్ట్ర అసెంబ్లీ అయినా దాని పదవీకాలం 2031 లేదా 2033లో ప్రారంభమైనా 2034 నాటికి ముగియాల్సిందే. సో ఈ మొత్తం ఎపిసోడ్ లో రాష్ట్రపతికి తదుపరి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాతే వస్తుంది. అప్పటికి బిల్లు ఆమోదం పొందితే నెక్స్ లోక్‌సభ 2034 వరకు కొనసాగుతుంది. 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం. అప్పుడే జమిలికి ఛాన్స్ ఉంది. అయితే ఈ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు చట్టంగా మారాలంటే పార్లమెంట్ ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. అంతటితో మ్యాటర్ ఆగదు. చట్టం అయిన తర్వాత కనీసం 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల కూడా దీన్ని ఆమోదించాలి. అయితే ఈ విషయంలో ఎన్డీఏ ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆ పని సులువు అవుతుంది. 20 రాష్ట్రాల్లో ఎన్డీయే పార్టీలు అధికారంలో ఉంటే ఇండియా బ్లాక్ 10 చోట్ల అధికారంలో ఉంది. లోక్‌సభలో 364 సీట్లు, రాజ్యసభలో 164 సీట్లు కావాలి. ప్రస్తుతం ఔఆంకి లోక్‌సభలో 292 సీట్లు, రాజ్యసభలో 129 సీట్లు ఉన్నప్పటికీ బిల్లును ఆమోదించడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లేదు. లోక్‌సభలో 364 సీట్లు, అలాగే రాజ్యసభలో 164 సీట్లు అవసరం. కానీ ఇప్పుడు ఎన్డీఏకు ఆ బలం లేదు. దీంతో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇండియా కూటమి పార్టీలు, అలాగే తటస్థ పార్టీల మద్దతు అవసరం.

## ముగిసిన మానవ హక్కుల పరిరక్షణ శిక్షణ శిక్షణ తరగతులు

### చివరి రోజు సమావేశంలో ప్రసంగించిన డా. కొప్పుల విజయ్ కుమార్



హైదరాబాద్, జూన్ 19 (శ్రీచక్ర): మానవ హక్కుల శిక్షణ తరగతులు అంటే మానవ హక్కుల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి మరియు వాటిని ఎలా రక్షించాలో నేర్పే కార్యక్రమాలు. ఇవి ప్రజలకు తమ హక్కుల గురించి అవగాహన కల్పించడానికి, ఇతరుల హక్కులను గౌరవించడానికి మరియు సమాజంలో మానవ హక్కులను ప్రోత్సహించడానికి సహాయపడతాయని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని అబిడ్స్ లో గురువారం మానవ హక్కుల శిక్షణ తరగతులు ముగిశాయి. చివరి రోజు ప్రసంగంలో డా. కొప్పుల విజయ్ కుమార్ మానవ హక్కులు అంటే ఏంటి, భారత రాజ్యాంగం వాటి విలువలు, ప్రాముఖ్యత మరియు చట్టభద్ధమైన హక్కుల పరిరక్షణ ప్రభుత్వ విధానాలు గురించి మాట్లాడారు. మానవ హక్కుల శిక్షణ తరగతులు మానవ హక్కుల ఉద్యమంలో ఒక ముఖ్యమైన భాగం మరియు సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. మానవ హక్కుల గురించి నేర్చుకోవడంలో అంతర్భాగం ఏమిటంటే, అన్ని హక్కులతో పాటు వచ్చే బాధ్యతల గురించి తెలుసుకోవడం. మానవ హక్కులు వ్యక్తులకు మరియు మొత్తం సమాజానికి చెందినట్లే, మానవ హక్కులను గౌరవించడం, రక్షించడం మరియు ప్రోత్సహించడం అనే బాధ్యత వ్యక్తిగతమైనది మరియు సమిష్టిగా ఉంటుందన్నారు. మానవ హక్కులు అంటే జాతి, కుల, మత, భాష, లింగ, వర్గ, వర్ణ లేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవులందరికీ స్వాభావికమైన హక్కులు కలిగి ఉండడం అని గుర్తు చేశారు. మానవ హక్కులలో జీవించే హక్కు, స్వేచ్ఛ, బానిసత్వం, హింస నుండి స్వేచ్ఛ, అభిప్రాయం, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, పని, విద్య హక్కు లాంటి మరెన్నో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ డా. గంప హన్మ గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తాద్రి గౌడ్, తెలంగాణా రాష్ట్ర లీగల్ అడ్వైసరి కమిటీ చైర్మన్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది కడారి రమేష్, రాష్ట్ర అబ్జర్వేషన్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రవీణ్, నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ మాచర్ల సాయి కిరణ్, నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, రూరల్ చైర్మన్ పిప్పరి హనుమంత్, సిరికొండ మండల చైర్మన్ కె. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు...!యోగా గురువు తొగరు మూర్తి.






రామచంద్రపురం, జూన్ 19 (శ్రీచక్ర)ప్రతినిత్యం యోగాని చేయడం తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని యోగ గురువు తగర మూర్తి పేర్కొన్నారు ఈ మేరకు గురువారంఅంతర్జాతీయ యోగా డే దినోత్సవ సందర్భంగా మోడరన్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు చైతన్య ఉచిత యోగా శిక్షణా సంస్థ వ్యవస్థాపకులు తొగరుమూర్తి యోగా శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థిని,విద్యార్థులను ఉద్దేశించి తొగరుమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశంలో 5000 సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి అందించిన యోగా విద్య వలన మానవునికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలను గుర్తించి ఐక్యరాజ్యసమితి 2015 జూన్ 21 న 189 దేశాలు మద్దతుతో అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. జూన్ 21వ తేదీ విశిష్టత గురించి ఐక్యరాజ్యసమితిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు మాట్లాడుతూ 21వ తేదీ పగటి కాలం ఎక్కువగా ఉండే రోజని తెలిపారు.అందుచేత ఆ రోజునే యోగా డే గా ప్రతిపాదించాలని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుకు స్పందించి ఆరోజు యోగాడే గా ప్రకటించారు.యోగ విద్యను ప్రతీ ఒక్కరు నేర్చుకొని రోగాలకు దూరంగా వుంటూ సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ,మీఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి యోగా ఉపయోగపడుతుందని తొగరు మూర్తి తెలిపారు.కళాశాల యాజమాన్యాలు విద్యార్థి దశ నుంచి యోగ విద్యను ప్రతిరోజు నేర్పించడం వలన విద్యలో రాణిస్తూ ఆరోగ్యకరంగా శారీరక బలంతో ఉంటూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకుంటారని తెలిపారు.ఈ ఆధునిక కాలంలో సుఖ సౌఖ్యాలతో పాటు అనారోగ్యం కూడా పెరుగుతుందని వాతావరణం లో వచ్చిన మార్పులు,తినే ఆహారంలో వచ్చిన మార్పులు వల్ల మానవుడు అనారోగ్యం పాలవుతున్నాడు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తిని నిజం చేసుకోవాలంటే ప్రతీ ఒక్కరు ప్రతిరోజు యోగా,ప్రాణాయామాలు సాధన చేయాలని తొగరుమూర్తి పిలుపునిచ్చారు.ఉపాధ్యాయులకు,విద్యార్థిని విద్యార్థులకు సూర్య నమస్కారాలు,ఓంకారం, యోగాసనాలు,ప్రాణాయామాలు వంటివి తొగరు మూర్తి నేర్పించారు.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జివి రావు గారు అంతర్జాతీయ యోగా డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు యోగా విద్య నిర్వహించినందుకు ధన్యవాదములు తెలిపారు. అనంతరం కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డాక్టర్ జి వి రావు గారు తొగరు మూర్తి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి వి రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆర్గనైజర్ మాణిక్యం,సుధాకర్, ప్రొఫెసర్లు,అత్యధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ,డెంటల్ వైద్య శిబిరాలు ఏర్పాటు

### వందలాది మంది ప్రజలు నాణ్యమైన వైద్య సేవలు







రామచంద్రపురం, జూన్ 19 (శ్రీచక్ర)పి.డి.ఎస్.యూ , జై భీమ్ సైనిక్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 19 జూన్ 2025న రామచంద్రపురం స్థానిక వైయస్సార్ నగర్ లో కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఉచిత కంటి మరియు డెంటల్ వైద్య శిబిరం స్థానిక ప్రజలలో విశేష స్పందన పొందింది. గ్రామీణ, పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేయబడిందని జై భీమ్ సైనిక్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ రాజు, పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దూ నిర్వహణ వహించారు. కపిలేశ్వరపురం ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి డాక్టర్ యూ. పూర్ణ,సుబ్రహ్మణ్యం, సిబ్బంది కొండలరావు, విజయ్ ద్రాక్షారామ హ్యాపీ డెంట్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ పిల్లి వినయ్ కుమార్, డాక్టర్ కె.సుధ కిరణ్, సిబ్బంది శ్రీనివాస్, కె. మౌనిక తమ విలువైన సేవలను అందించారు. కంటికి సంబంధించి వందమంది పైగా, డెంటల్ యాభ్బే మంది పైగా టెస్ట్ చేసుకున్నారని డాక్టర్స్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తండ్రి వాసం శెట్టి సత్యం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, శ్రీధర్, ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కంచుమర్తి బాబురావు, తెలుగు యువత రాష్ట అధ్యక్షుడు ఏ. రిశ్వంత్ రాయ్, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు యు.శివ, జనసేన నాయకులు నల్లా వెంకటేష్, గిరి ,భీమ్ సైనిక్ నాయకులు పి.రాజ్ కుమార్ , మెడికల్ రిప్రజెంట్ మద్రి ప్రసాద్, అరోగ్య సురక్ష మెడికల్ షాపు కరీం, జమాతే ఇస్లాం హిందూ శాఖ అధ్యక్షులు హహ్మద్ అలీష, టీడీపి సీనియర్ నాయకులు పంపిన శ్రీను, ఎల్లూరి యేసు దాసు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. యువత సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.స్థానికులు భారీ సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజల అభినందనలు వెల్లువెత్తాయి.ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి, సహకరించిన సంస్థలకు, మరియు చొరవ చూపిన విద్యార్థులకు, కార్యకర్తలకు పి డి ఎస్ యూ మరియు జై భీమ్ సైనిక్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దా ప్రసాద్, అంబటి కృష్ణ, బుంగ కళ్యాణ్, సబ్బిడి విజయ్ కుమార్, వాన పల్లి నాగ రాజు, కరిపోతు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ పిలుపు




శ్రీశైలం జూన్ 19 నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం కిరణ్ కుమార్ అధ్యక్షతన గురువారం నాడు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ అధిపతులకు దాసోహమై వారికి అనుగుణంగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చి కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తుందని ఇలాంటి కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని మెడలు వంచకపోతే భవిష్యత్తులో కార్మికులకు కనీసం ప్రశ్నించే హక్కు లేకుండా పోతుందని వారు పేర్కొన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా జులై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సకల జనులు, వివిధ రంగాల కార్మికులు సంపూర్ణ మద్దతు తెలిపి సమ్మెను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, లక్ష్మయ్య, మల్లేష్, జి శంకర్, వెంకటస్వామి, నీరజ, స్వాతి, బండి లక్ష్మీపతి, గొర్ల సత్యం, నరసింహ, శివకృష్ణ, డి,వెంకటస్వామి, ఏం రామయ్య, పి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల,, జూన్ 19:-వికలాంగులు మరియు వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు సాయపరికరాలు ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ంఆఎఖ పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ంఒఎఓఅూ) సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.×శ్రీఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహ ణకు అవసరమైన సాంకేతిక నిపు ణులను తక్షణమే నియమించాలని ంఒఎఓఅూ ప్రతిని ధులకు సూచిం చామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం జూన్ 19 లోకకల్యాణంకోసం శ్రీశైలం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీ సేవగా) ఈ కైంకర్యం జరిపించబడు తోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణప తిపూజను జరిపించబ డింది. ఆ తరు వాత దత్తాత్రేయస్వామి వారికి పంచా మృతాభిషేకం, విశేషపూ జలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయుల వారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని వీరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమానిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.

## నీట్ లో ఆల్ ఇండియా 181వ ర్యాంక్ సాధించిన జీకే సతీష్ చంద్రకు అభినందించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



ఓర్వకల్, జూన్19(శ్రీచక్ర): ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ జీకే. వెంకట సుబ్బన్న ,శిరోమణిల కుమారుడు జీకే. సతీష్ చంద్ర ఆల్ ఇండియా 181వ ర్యాంక్ సాధించినందుకు గాను జీకే. సతీష్ చంద్ర ను అభినందించి, శాలువాతో సత్కరించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో హుస్సేనాపురం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ లో ప్రతిభను చాటాలి






కర్నూలు స్పోర్ట్స్, జూన్ 19 (శ్రీచక్ర) : ఒలింపిక్ డే ను పురస్కరించుకుని గురువారం సాయంత్రం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలోని స్కేటింగ్ రింక్ లో జరిగిన స్కేటింగ్ పోటీలకు ముఖ్యఅతిధిగా మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు యాని ప్రతాప్, మనవత అధ్యక్షులు దీప, పోటీల కన్వీనర్ డాక్టర్ రుద్రారెడ్డి, స్కేటింగ్ జాయింట్ సెక్రటరీ పునీత చౌదరి, విజయ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు జండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటవిడుపుగా స్కేటింగ్ నేర్చుకొని పోటీల వరకు చేరుకున్న క్రీడాకారులను అభినందించారు. స్కేటింగ్ తో పోటీతత్వం పెరిగి చక్కటి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షిచారు. స్కేటింగ్ తో మంచి ఆరాగ్యమే గాక మానసిక ఉల్లాసం పంపాండుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం నిర్వాహక కార్యదర్శి పి.సునిల్ కుమార్, స్కేటింగ్ కార్యదర్శి అబూబాకర్ పాల్గొన్నారు.

## 44 రోజులకు చేరుకున్న మున్సిపల్ ఇంజనీర్ కార్మికుల సమ్మె



కర్నూలు(శ్రీచక్ర)- ప్రభుత్వం ఇప్పటివరకు కూడా స్పందించకపోవడంతో ప్రజారాజ్య విభాగంలో మంచినీటి అందిస్తున్న మాకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రదర్శన నిర్వహించారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని కనీస వేతనం కూడా అమలు చేయకపోతే ఎలా బ్రతకాలని అలాగే తల్లికి వందనం మరియు ఇతర సంక్షేమ పథకాలను కూడా మేము కార్మికులం కాబట్టి మాకు కూడా వర్తింప చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ జి రంగ తెలియపరిచారు అలాగే నాయకులు మనోహర్ వెంకటేశ్వర్లు యాసిన్ బేగ షేక్షావలి వలి భాష శివ లక్ష్మన్న గంగావతి లక్ష్మి ఇతర కార్మికులందరూ పాల్గొన్నారు

## యోగాంధ్ర ను విజయవంతం చేద్దాం:ఎంపీడీఓ ప్రసాద్

వరదయ్యపాలెం,జూన్19 (శ్రీచక్ర)-పతి ఒక్కరూ యోగా ని తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఎంపీడీఓ ప్రసాద్ పిలుపునిచ్చారు.జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా,యోగాంధ్ర ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. వైద్యపరంగా, మానసికంగా మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు.విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు,రైతులు ? ప్రతి వర్గం వారూ యోగా చేయడం ద్వారా మేలును పొందవచ్చని వివరించారు.సర్వత్రా యోగా పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు,శిబిరాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. గ్రామీణ స్థాయిలో స్వచ్ఛంద సేవకులు,సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

## వ్యక్తిని సమున్నతంగా మార్చే శక్తి యోగాకు ఉన్నది

### నగరపాలక సహాయ కమిషనర్ కె. వి. సతీశ్ కుమార్ రెడ్డి






కర్నూలు, జూన్ 19 (శ్రీచక్ర): వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి యోగ ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి వ్యక్తిలో నిద్రాణమైఉన్న శక్తులను మేల్కొల్పి, తనను తానుగా నిరూపించుకునే విధంగా ముందుకు తీసుకుపోగల శక్తి యోగాకు ఉన్నదని, అందుకే ప్రపంచ దేశాల మేధావులందరుకూడా యోగాను అభ్యాసం చేస్తున్నారని, యోగపై అనేక పరిశోధనలు కూడా జరుగుతున్నాయని, నగరపాలక సహాయ కమిషనర్ కె.వి. సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బి.తాండ్రపాడు నందున్న ది క్రెడో పాఠశాల నందు ఏర్పాటుచేసిన సామూహిక యోగాసనాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో ప్రతి జిల్లా కేంద్రంలో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు నిర్వహిస్తున్నదని, కర్నూలునందు ది క్రెడో పాఠశాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ది క్రెడో పాఠశాల కరస్పాండెంట్ శ్రావ్య కార్తీక్, లలితా పీఠం పీఠాధిపతులు మేడా సుబ్రహ్మణ్యం స్వామి, యోగా మాస్టర్ అనంత అనిల్ కుమార్, ధార్మిక ప్రవచకులు జి. బలరామాచార్య, వెల్దుర్ది హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపకులు రామాంజనేయులు స్వామి, లక్ష్మి రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. యోగా మాస్టర్ అనంత అనిల్ విద్యార్థులందరితో సూర్య నమస్కారాలు తదితర యోగాసనాలు అభ్యాసం చేయించారు.

## అలరించిన నృత్య ప్రదర్శన




శ్రీశైలం జూన్19 శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) గురువారం నాడు రాగరమ్య కల్చరర్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శివతాండవం, శివస్తుతి, భో... శంభో, శంభోశంకర, గంగాధర శంకరా తదితర గీతాలకు మంజుల, శివాని, ఇందుశ్రీ, సహస్ర, వేదాంశి సంజన తదితరులు నృత్య ప్రదర్శ నను చేయడం జరుగుతోంది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడు తున్నా యి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాలి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, జూన్ 19 (శ్రీచక్ర): ఈ నెల 21వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 6.15 గంటలకు వెన్యూ లో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు..ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహసీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు..రేపు (శుక్రవారం) సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు,ఇంచార్జి లు తదితర వివరాలను ఈ రోజు అందచేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్ లు, ఇంచార్జి లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలానికి ట్రైనర్లను రిజర్వులో ఉంచడం జరిగిందని, వారిని ఒక క్లస్టర్ పాయింట్ లో ఉంచి, ఎక్కడైనా ట్రైనర్ లు లేకపోతే వెంటనే వారిని పిలుచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. కార్యక్రమంలో పాల్గొనే పబ్లిక్ అంతా కవర్ అయ్యేలా ఫోటోలు, వీడియో లు తప్పనిసరిగా తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు ..ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు. ప్రజలకు కూడా కార్యక్రమం గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్ల గురించి తెలుసుకు న్నారు.. ఆయా మున్సిపాలిటీ లు, మండలాల్లో వేదికల ఏర్పాటు, ట్రైనర్లు, ఎంత మంది రిజిస్టర్ అయ్యారు, అన్ని ఏర్పాట్లు చేశారా అని కలెక్టర్ అధి,కారులను అడిగి తెలుసుకు న్నారు. టెలి కాన్ఫరెన్స్లో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీ వోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనండి

### 21వ తేదీ టేక్కె మార్కెట్ యార్డులో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల (శ్రీచక్ర): జూన్ 19 : -ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో పండుగ వాతావరణంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 6-45 గంటల నుంచి 8 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన దాదాపు 8 లక్షల మంది పౌరులు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణాలు, జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర వెన్యూలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలోని విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత విద్యాసంస్థల ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా యోగంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నెల 21వ తేదీన నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో దాదాపు 5,000 మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాను ముందంజలో ఉంచేలా చూడాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు భాగస్వామ్యం కావడం ద్వారా మన రాష్ట్రానికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేసి ఒత్తిడిని తగ్గించుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. జీవితంలో యోగాని భాగం చేసుకోవాలని, నిత్యం యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ :ఎం సుధాకర్ బాబు



కర్నూలు (శ్రీచక్ర)-భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ గారని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు అభిప్రాయపడ్డారు. ఇటీవల కేంద్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తెరచాపలేని నావ లాంటిదని సముద్రంలో తెరచాప లేకుండా నావ ఎలా ప్రయాణిస్తుందో ఈ ప్రభుత్వం అలా కొనసాగుతుందని ఏ క్షణాన కూలుతుందో ఎవరికి తెలియదని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు ఎద్దేవా చేశారు. గురువారం రాహుల్ గాంధీ గారి బర్త్ డే సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ రాహుల్ గాంధీ గారితోనే సాధ్యమని, 2004, 2009 రెండు పర్యాయాలు అంది వచ్చిన ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందని దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ గారు మాత్రమేనని సుధాకర్ బాబు గారు అన్నారు. దేశం అంత రాహుల్ గాంధీ వైపు ఎదురు చూస్తున్న ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ కి సున్నితమైన అంశంగా ఉన్న ప్రత్యేకహోదా, విభజనహామీల విషయంలో న్యాయం చేయగలిగింది ఒక్క రాహుల్ మాత్రమేనని తెలియజేశారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి గ్రాఫ్ పెరిగిందని దుర్బుద్ధితో మోడీ అమిత్ షాలు రాహుల్ గాంధీ గారిపై కక్షగట్టి తప్పుడు కేసులు బనాయించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి రాహుల్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించి నియంతలా వ్యవహరించారని వారు ఎన్ని కుట్రలు పన్నినా కర్ణాటకలో, తెలంగాణలో కాంగ్రెస్ విజయ డంకా మోగించిందని నేడు ఎన్డిఏ కూటమి మోడీ ప్రభుత్వం గాలిలో దీపంలా ఉందని అది ఎప్పుడు కూలుతుందో తెలియదని మోడీ ప్రభుత్వం కూలితే రాహుల్ గాంధీ గారు ఇండియా కూటమి ద్వారా ప్రధాని పదవి చేపడతారని జోష్యం చెప్పారు. ముందుగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో సుధాకర్ బాబు గారు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబు రావు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ చైర్మన్ ఎజాజ్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు పోతుల శేఖర్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కిషోర్, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్, డబ్ల్యు సత్యరాజు, జాన్ సదానందం, అబ్దుల్ హై, రంగస్వామి మద్దమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# యోగాంధ్ర ను విజయవంతం చేద్దాం:ఎంపీడీఓ ప్రసాద్



వరదయ్యపాలెం,జూన్19(శ్రీచక్ర):ప్రతి ఒక్కరూ యోగా ని తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఎంపీడీఓ ప్రసాద్ పిలుపునిచ్చారు.జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా,యోగాంధ్ర ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. వైద్యపరంగా, మానసికంగా మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు.విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు,రైతులు ? ప్రతి వర్గం వారూ యోగా చేయడం ద్వారా మేలును పొందవచ్చని వివరించారు.సర్వత్రా యోగా పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు,శిబిరాలు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. గ్రామీణ స్థాయిలో స్వచ్ఛంద సేవకులు,సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు, యోగా గురువులు పాల్గొనున్నారు."మన ఆరోగ్య భద్రతకు యోగా మార్గదర్శకం అవుతుంది,అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దాం" అంటూ ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలి



కోట జూన్ 19 (శ్రీ చక్ర) : జూన్ 21 వ తేదీన జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోట తాహసిల్దార్ జే జే రావు ఎంపీడీవో దిలీప్ కుమార్ లు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని తాహసిల్దార్ వారి కార్యాలయం నందు అన్ని శాఖల మండల అధికారులు హాజరై శనివారం జరగబోవు యోగా దినోత్సవ కార్యక్రమం పై సన్నద్ధతపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలో సుమారు 140 ప్రదేశాలలో ఒక్కొక్క ప్రదేశానికి ఒక సచివాలయ సిబ్బంది ఇన్చార్జిగా ఉంటూ ప్రజలు,ఉపాధి శ్రామికులు,పొదుపు మహిళలు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,అందరు వారి వారి సచివాలయాల్లో ఏర్పాటు చేసిన సెంటర్లో ఉదయం 7 గంటల నుండి 8 గంటల్లోపు యోగా కార్యక్రమం నిర్వహించాలని ఈ కార్య క్రమాన్ని మండల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని,అందరూ తమ వంతు కృషి చేయాలని చర్చించారు.ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,హాస్టల్లో గురుకులాల్లో ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎమ్ ఈ ఓ కు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కే.జే జే రావు,ఎంపీడీవో దిలీప్ కుమార్, ఎంఈఓ మస్తానయ్య,ఏ పీ ఓ,ఏపీఎం అనీలా,హౌసింగ్ ఏ ఈ భాస్కర్ రావు, సీడీపీఓ ముని కుమారి,డాక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీసిటీ సీఎఫ్ఓ కు పురస్కారం

శ్రీసిటీ,జూన్19(శ్రీచక్ర): ఈ నెల 18న ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన 8వ వార్షిక బిజినెస్ వరల్డ్ సిఎఫ్ఓ వరల్డ్ ఫైనాన్స్ స్ట్రాటజీ ఎక్సలెన్స్ అవార్డులలో శ్రీసిటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సిఎఫ్ఓ) ఆర్.నాగ రాజన్ ప్రతిష్టాత్మక 'బెస్ట్ సిఎఫ్ఓ అందుకున్నారు. ఉత్తమ ఆర్థిక ప్రణాళిక, పనితీరుకు గాను ఆయనకు అవార్డు దక్కింది.



# ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన అవసరం..,

## ఆయిల్ ఫామ్ పంటను పరిశీలిస్తున్న ఉద్యాన వనరుల అధికారిణి ఎన్.సునీత...

కోట జూన్ 19 (శ్రీ చక్ర) : ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉద్యాన వనరుల అధికారిణి ఎన్ సునీత తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ను దైనందిక జీవితంలో మనుషులకు వంటనూనెలు ఎక్కువ వినియోగించుకుంటున్నారని అందుకు జిల్లాలో రైతులు ఆయిల్ ఫాం పంటపై అవగాహన పెంచుకుని ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా ఆయిల్ ఫామ్ పంటలు వేసుకోవాలని అన్నారు.అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట సాగు విధానాలు ప్రతి రైతుకు అవసరమన్నారు.ఆయిల్ ఫామ్ చెట్టు యొక్క వయసు 30 సంవత్సరాలు పెంచుకోవచ్చు అన్నారు. ఆయిల్ ఫామ్ చెట్ల నుండి వచ్చే గెలల ద్వారా పామ్ ఆయిల్ వస్తుందని ప్రతి రైతు ఎకరానికి మూడు లక్షలు వరకు దిగుబడి తీయచ్చని సూచించారు. ఆయిల్ ఫామ్ పంటను రైతులు లాభదాయకమైన శాశ్విత పండుగ గుర్తించి సాగు చేసుకోవచ్చన్నారు. మొదటి మూడు నాలుగు సంవత్సరాలు అంతర పంటలు కూరగాయలు పెసర మినుములు మొదలైనవి సాగు చేసుకోవచ్చని,మొదటి కోత నాటిన 36 నెలలకు తర్వాత ప్రారంభమవుతుందని 25,30 సంవత్సరాలు దిగుబడిమిస్తుందన్నారు.ఆయిల్ ఫామ్ ఎకరాకి త్రిభుజాకార పద్ధతిలో అయితే 57 మొక్కలు,చతురస్రాకార పద్ధతిలో అయితే 50 మొక్కలను నాటుకోవచ్చు అన్నారు.అంతేకాకుండా ఎకరాకి 8-10 ఎమ్ టి వరకు దిగుబడినిస్తుందన్నారు. గూడూరు,చిల్లకూరు ,కోట,వాకాడు మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగు గూర్చి రైతులందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.



# సర్వేపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల సమీక్షలో తూపిలి రాధాకృష్ణారెడ్డి



కోట జూన్ 19 (శ్రీ చక్ర): రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల సమీక్షా సమావేశంలో కోట గ్రామానికి చెందిన తూపిలి రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర పార్టీ కార్యదర్శి దావా పెంచలరావు, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, గూడూరు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల నరసింహులు, చిల్లకూరు క్లస్టర్ ఇంచార్జి పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డితో పాటుగా సర్వేపల్లి నియోజ కవర్గ పరిశీలకుడిగా నియమించబడిన తూపిలి రాధాకృష్ణారెడ్డి సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షకు హాజరయ్యారు.ఈ సందర్భంగా తూపిలి రాధాకృష్ణారెడ్డి మాట్లాడు తూ కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి దావా పెంచలరావు ఆధ్వర్యంలో సహచర పరిశీలకులతో కలిసి సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలలో తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల, క్లస్టర్ ఇంచార్జిల , బూత్ ఇంచార్జిల, యూనిట్ ఇన్చార్జిల సమావేశం నిర్వహించి మండల పార్టీ అధ్యక్షుని అభ్యర్థిత్వంపై అభిప్రాయ సేకరణ చేస్తామని తెలిపారు.దీంతోపాటు పార్టీ కేంద్ర కార్యాలయ సూచన మేరకు సర్వేపల్లి నియోజకవర్గంలో మండలాల వారీగా ఆయా గ్రామాల కమిటీల నియామకం గురించి, అనుబంధ సంఘాల భర్తీ గురించి, కుటుంబ సాధికారసారదుల ఎంపిక తాజా పరిస్థితి గురించి, జూన్ 23వ తేదీ నుండి "" తొలి అడుగు"" పేరుతో నిర్వహించనున్న కూటమి ప్రభుత్వ పాలనకు సంబంధించిన విస్తృత ప్రచార కార్యక్రమం గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు.మండలాల వారీగా నిర్వహించే పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశాలలో నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిల అభిప్రాయాలను సేకరించి అధిష్టానానికి నివేదించడం ద్వారా రాష్ట్ర పార్టీ ద్వారా ఆయా మండలాల పార్టీ అధ్యక్షులను ప్రకటించడం జరుగుతుందని రాధాకృష్ణారెడ్డి తెలిపారు

# డయేరియా వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి:డా. చప్పిడి




రామచంద్రపురం, జూన్ 19(శ్రీచక్ర)ప్రతి ఒక్కరు డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చప్పిడు వెంకటేశ్వరరావు సూచించారు. ఈ మేరకు గురువారం కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డేయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గూర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు, విశిష్ట అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు, సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్ధాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు డయేరియా సోకినట్లు అనుమానంగా ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు వెల్లి తగిన వైద్యం చేయించుకోవాలని తెలిపారు . క్లబ్ గవర్నర్ ఆలై పెంకె గోవిందరాజు మాట్లాడుతూ జంక్ ఫుడ్ లను తినడం మాని ఆరోగ్యకరమైన ఇంట్లో చేసిన వంటకాలు వేడివేడిగా తినాలని, తలనొప్పి, జ్వరం, సాధారణ నొప్పులు మరియు నొప్పులు మరియు అలసట వంటి ఇతర లక్షణాలు కూడా ఉండవచ్చని. పారిశుద్యం మరియు పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డి సి టి అలై కిరణ్ కుమార్ , డిస్ట్రిక్ట్ చైర్మన్ అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అలై శ్రీదేవి, అలై రజని గౌరి, అలై కుమార్, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై భద్రం, అలై సి హెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సుపరిపాలనపై జగన్నాథగిరిలో బిజెపి శ్రేణులు ప్రచారం...!

## గ్రామాల్లో ప్రజలనుంచి విశేష స్పందన: శివాజీ గ్రామంలో ఇంటింటా ప్రచారం



కాజులూరు, జూన్ 19(శ్రీచక్ర)మోదీ 11 సంవత్సరాల సూపరిపాలనపై గ్రామాల్లో ప్రజల నుండే విశేష స్పందన లభిస్తుందని కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఈ మేరకుభారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమే రకు, నరేంద్ర మోడీ 11 సంవత్సరాల, సేవా, సుపరిపాలన ప్రచారానికి, మండల అధ్యక్షులు జగన్నాథగిరి గ్రామంలో హాజరయ్యారు, జగన్నాథగిరి బిజెపి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి గారు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బిజెపి పదాధికారులు, కార్యకర్తలు అన్ని గ్రామాల్లోనూ ఈ పాంప్లెట్లు అందరికీ పంచి మన నరేంద్ర మోడీ చేస్తున్న దేశ అభివృద్ధిలో భాగంగా రైల్వేలు అభివృద్ధి , జన్ధన్ ఖాతాల ద్వారా ప్రజల్ని బ్యాంకులకు దగ్గరచేయడం సుకన్య సమృద్ధి యోజన ద్వారా బాలికలకు చేయూతని ఇవ్వటం, ఆరోగ్య భీమా ద్వారా అందరికీ కేవలం ?12కే బీమా సౌకర్యం కల్పించడం, ఇలాంటి కార్యక్రమాలు గురించి ప్రతి గ్రామంలోనూ తెలియజేయాలని కోరారు, జగన్నాథగిరి ఎంపిటిసి కొప్పన లక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే, మా గ్రామంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టే ఈ కార్యక్రమాలన్ని అమలు చేసామని తప్పకుండా అన్ని గ్రామాల్లోనూ ప్రజలకు అందాయని మీరు వాళ్ళందరికీ తెలియజేయాలన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు వాసంశెట్టి రామకృష్ణ, నిమ్మన రాజేష్, బిజెపి కార్యకర్తలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



కాజులూరు, జూన్ 19 (శ్రీచక్ర) శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం1 గం"లవరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి లో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం ఈ సందర్భంగా కాజులూరు,ఐతపూడితిప్పరాజుపాలెం, ఒంటితాడి పల్లిపాలెం ,శీల గ్రామాల్లో,ఇండస్ట్రీలు ,ఆక్వా ఏరియాలకు ట్రీ ట్రిమ్మింగ్ లో భాగంగా సప్లై నిలిపివేస్తామని కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా భాస్కర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్కొన్నారు .

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సత్కారం





కాజులూరు, జూన్ 19 (శ్రీచక్ర)కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాశెట్టిలలో ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు గ్రామ పెద్దలు అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు గురువారం 2024 - 25 విద్యా సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నందు బాలుర విభాగంలో 1000 మార్కులకు గాను 953 మార్కులు సాధించిడమే కాకుండా కాకినాడ జిల్లాలో ప్రథమ స్థానం సాధించి అమరాతతి వై ఎల్ టి నందు వెల్లూరు ఇనిస్ట్యూట్ లో ఫ్రీ సీటు సంపాదించిన యాళ్ళ సత్య ఈశ్వర్ , అలాగే బాలికల విభాగంలో ఎంపీసీ గ్రూపు నందు 1000 మార్కులు గాను 976 మార్కులలో కాకినాడ జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిన కాదా దేవిహాసిని ను కాలేజిలో గ్రామపెద్దలు అన్యం శ్రీరామచంద్రమూర్తి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ గవర్నమెంటు కాలేజీలో ఈ విధమైన మార్కులు తెచ్చుకోవడం గొప్పతనమని దీని వెనుక అధ్యాపకులు, తల్లిదండ్రులు కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ సత్య శ్రీనువాస్ ఒక్కొక్క విద్యార్థికి 1500 రూపాయలు చొప్పున క్యాష్ ప్రైజ్ అందించారు, వీరిని అధ్యాపకులు, అద్యాప్రకేతర సిబ్బంది ఈసందర్భంగా అభినందించారు.

# మామిడి ర్యాంపులు తనిఖీ చేసిన కలెక్టర్



తిరుపతి,జూన్19(శ్రీచక్ర): పాకాల మండలం బాలిరెడ్డి పల్లె,దామల చెరువు పరిసరప్రాంతాల లోని మామిడి కొనుగోలు ర్యాంపులను కలెక్టర్ తనిఖీ చేశారు.అక్కడి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ రేటు విషయం లో రైతులను తప్పు దారి పట్టించడం గాని ప్రభుత్వం కేటాయించిన ధర కన్నా తక్కువ చెల్లిస్తే చర్యలు తప్పవని ర్యాంపు యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ హెచ్చరించారు.

# రైతులకు మళ్లీ సంకెళ్లా...

మహబూబ్ నగర్, జూన్ 19, గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ వద్దని ధర్నా చేసిన రైతులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని కోర్టుకు తరలించే క్రమంలో సంకెళ్లు వేయడం సంచలనంగా మారింది. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. చర్యను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంది. నాడు లగర్లలో కూడా రైతును సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారు. గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడలో ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. దీన్ని వ్యతిరేకించిన స్థానిక రైతులు జూన్ 4న ఆందోళన చేశారు. అక్కడ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చిన సంస్థ ఫర్నీచర్ను ధ్వంసం చేశారు. దీంతో ఆ సంస్థ ఫిర్యాదు మేరకు పోలీసులు కొందరు రైతులను అరెస్టు చేశారు. దాదాపు 41 మందిపై కేసులు పెడితే 12 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. రిమాండ్లో ఉన్న రైతులను మహబూబ్నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు తరలించారు. ఈ క్రమంలో ఇద్దరికి సంకెళ్లు వేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని, అధికారుల చర్యలను ప్రశ్నించాయి. కంపెనీకి కొమ్ముకాస్తు రైతులపై కేసులు పెట్టడమే కాకుండా వారికి సంకెళ్లు వేసి తరలించడం ఏంటని నిలదీశాయి.

# రాజకీయనేతలకు గుడ్ న్యూస్

## ఏపీలో పెరగనున్న 225 నియోజకవర్గాలు

విజయవాడ, జూన్ 19, తెలుగు రాష్ట్రాల్లో( నియోజకవర్గాల సంఖ్య పెరగనుందా? పునర్విభజన కచ్చితంగా చేపడతారా? కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. నియోజకవర్గాల పెంపునకు సంబంధించి కదలిక వచ్చింది. కేంద్ర ప్రభుత్వం జన గణనకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని ప్రచారం సాగుతోంది. జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనున్నారు. తద్వారా నియోజకవర్గాల పెంపు, రిజర్వేషన్ల కేటాయింపునకు ఈ రెండు అంశాలు దోహదపడతాయని భావిస్తున్నారు. కులగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. తరువాత పునర్విభజన ప్రక్రియ చేపట్టి 2029 ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన ఆనందం కనిపిస్తోంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. ఇప్పటికే 2014, 2019, 2024 ఎన్నికలు పూర్తయ్యాయి. అయితే రాష్ట్ర విభజన జరిగిన సమయంలోనే నియోజకవర్గాల పెంపు ఉంటుందని అంతా భావించారు. విభజన హామీల్లో సైతం నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి. పునర్విభజన చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది. కానీ జన గణన, కుల గణన జరగకపోవడంతో దానిపై ముందడుగు వేయలేకపోయింది కేంద్రం. వాస్తవానికి 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన చేపట్టాల్సి ఉంది. ఈ లెక్కన 2021లో చేపట్టాల్సిన జనగణన.. కరోనా వైరస్ కారణంగా చేపట్ట లేకపోయారు. దేశంలో వచ్చే ఏడాది రెండు విడతల్లో జనగణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి.పునర్విభజనలో భాగంగా ఏపీలో అసెంబ్లీ సీట్లు50 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. ప్రతి పార్లమెంటు స్థానంలో రెండు నియోజకవర్గాల చొప్పున పెరిగే అవకాశం ఉంది. ఈ పునర్విభజన పైనే చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా అధికార పార్టీకి పునర్విభజన అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది. తమకు అనుకూలంగా పునర్విభజన చేపట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఏపీలో కూటమి పార్టీల నేతలు ఎక్కువగా పునర్విభజన పై ఆశలు పెట్టుకున్నారు. 50 అసెంబ్లీ సీట్లు పెరిగితే.. ఆశావహులకు సైతం చాలా సులువుగా సీట్లు కేటాయించవచ్చని పార్టీలు భావిస్తున్నాయి.చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉండేది. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆ సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగిందన్న కామెంట్స్ వినిపించాయి. 2009లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి విజయం సాధించడం వెనుక పునర్విభజన ప్రక్రియ దోహద పడిందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉండడం, కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో తప్పకుండా కూటమికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. అయితే 2027 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# బనకచర్ల చుట్టూ రాజకీయం

తిరుపతి, జూన్ 19, బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జల భద్రతను ఇచ్చే కవచంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణిస్తుంటే, తెలంగాణకు ఈ ప్రాజెక్టు శాపమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.గోదావరి నదిలో వృథాగా కలుస్తున్న 3 వేల టీఎంసీల వరద కలుస్తోందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ మూడు వేల టీఎంసీలలో 200 టీఎంసీల వరద నీటిని కరవు పీడిత ప్రాంతం రాయలసీమతోపాటు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తరలించడం ప్రాజెక్టు లక్ష్యం. ఇది కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడంతోపాటు ఏపీకి తాగునీటి కొరత తీర్చేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దాదాపు 80 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయ పరంగా చూస్తే సుమారు 7.5 లక్షల నుండి 12 లక్షల ఎకరాల వరకు కొత్తగా సాగు నీరు అందించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇది రాయలసీమకు వరప్రదాయినిగా చెప్పవచ్చు. వ్యవసాయ ఉత్పత్తులు ఈ ప్రాంతంలో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని ఏపీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న 22.59 లక్షల ఎకరాల ఆయకట్టును సాగునీటిని స్థిరీకరించవచ్చు. కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ కుడి కాలువ కింద 8 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణకు ఈ బనకచర్ల ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీ పారిశ్రామిక అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. ఇది పారిశ్రామిక అవసరాలను తీర్చే ప్రాజెక్టు కూడా. కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు ఇది దోహదం చేస్తుంది.సెంట్రల్ వాటర్ కమిషన్‌కు బనకచర్ల ప్రాజెక్టుపై "ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ " ను ఏపీ ప్రభుత్వం 2025, మే 22న సమర్పించింది. దీనిపై కేంద్ర జల సంఘం దృష్టి సారించింది. దీనిపై డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ను సమర్పించడానికి ఏపీ నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పర్యావరణ అనుమతులు ఈ ప్రాజెక్టుకు కీలకమైనవి. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనా కమిటీ జూన్ 17, 2025న సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై ప్రాథమికంగా చర్చించింది. ఈ ప్రాజెక్టుకు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం జలహారతి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనేది గోదావరి-కృష్ణా-పెన్న నదులను అనుసంధానం చేసే ప్రణాళిక. గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ముఖ్య లక్ష్యం. మూడు దశలుగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోలవరం నుండి కృష్ణా నది వరకు తొలి దశగా, కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశగా, బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశగా నిర్మాణాన్ని చేపట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇలా గోదావరి వరద జలాలను గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తరలించి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వినియోగించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.బనకచర్ల కరువు పీడిత రాయలసీమకు పునరుజ్జీవం కల్పించే ప్రాజెక్టు. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో జలవనరులు మరింత పెరుగుతాయి. తద్వారా కలిగే నీటి సమృద్ధి వల్ల వ్యవసాయ రంగంలో ఏపీ విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించే వీలుంటుంది. ఏపీ స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించనున్నారు. తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. మొత్తం మీద ఏపీ సమగ్రాభివృద్ధికి బనకచర్ల ప్రాజెక్టు కీలకం అని చెప్పాలి

# విశాఖకు ఇంటర్నేషనల్ బ్రాండ్...

విశాఖపట్టణం, జూన్ 19, అంతర్జాతీయ స్థాయిలో మరోసారి విశాఖపట్నం మార్మోగ నుంది. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు విశాఖలో జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఐదు లక్షల మందితో యోగా దినోత్సవ వేడుకలు జరిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే విశాఖ సిటీ పర్యాటకంగా గుర్తింపు పొందింది. వాణిజ్యపరంగా అభివృద్ధి సాధిస్తోంది. ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న మెగాసిటీగా గుర్తింపు సాధించింది. అందుకే సిటీ ఆఫ్ డెస్టినీ గా పేర్కొంటారు. ఇక టూరిజం అంటే విశాఖ అని అంతర్జాతీయ పర్యాటకులు భావిస్తారు. అటువంటి చోట ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జరుపుతుండడంతో.. మరోసారి అంతర్జాతీయ స్థాయిలో విశాఖ చర్చకు దారితీస్తోంది.యోగాకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చింది భారత్. అందుకే యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈసారి విశాఖలో జరిగే వేడుకలకు హాజరవుతానని ముందుగానే ప్రకటించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మోడీ.. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సాగర తీరానికి వస్తానని రాష్ట్ర ప్రభుత్వానికి ఆఫర్ ఇచ్చారు. ఇది ఒక విధంగా చెప్పాలంటే విశాఖ అభివృద్ధికి అడుగులు పడినట్టే. ఇప్పటికే ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయి. ఇంకోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్నాయి. ఆర్థిక రాజధానిగా విశాఖ మారుతున్న క్రమంలో ఇటువంటి అంతర్జాతీయ వేడుకలకు వేదికగా నిలవడం శుభపరిణామం.ప్రధాని విశాఖ పర్యటనక సంబంధించి షెడ్యూల్ ముందుగానే ఖరారు అయింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. ఈనెల 20న ప్రధాని నరేంద్ర మోడీ భువనేశ్వర్ నుంచి విశాఖకు చేరుకోనున్నారు. ఆ రాత్రికి అక్కడే బస చేస్తారు. ఆ తరువాత రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖ బీచ్ రోడ్ లో యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు. అదేరోజు మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖకు ప్రముఖుల తాకిడి పెరిగింది. ఇప్పటికే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆయన ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలకనున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ నేరుగా విశాఖకు చేరుకుంటారు. కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర మంత్రులు కూడా పెద్ద ఎత్తున హాజరవుతారు. ఒకరోజు ముందుగానే విశాఖ నగరం భద్రత వలయంలోకి వెళ్తుంది. ఇప్పటికే నగరం నిఘా నీడలో ఉంది. మొత్తానికైతే విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి రావడం పై నగరవాసులతోపాటు ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తల్లికి వందనంలో నిబంధనాలు...తొలగింపు

నెల్లూరు, జూన్ 19, ఏపీలోతల్లికి వందనం పథకం సందడి నెలకొంది. బ్యాంకులు రద్దీగా మారుతున్నాయి. ఇంకోవైపు వస్తువుల కొనుగోలుతో మార్కెట్లు కూడా కిటకిటలాడుతున్నాయి. ఈ నెల 12న విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యింది. అదే రోజు తల్లికి వందనం నిధులను విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తల్లుల ఖాతాలలో నిధులు జమ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొంది. అయితే డబ్బులు ఖాతాలలో పడని వారు లబో దీపం అంటున్నారు. తమనెందుకు లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించారంటూ గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. అయితే మీరంతా నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగించారని చెబుతుండడంతో షాక్ కు గురవుతున్నారు. అయితే తాము అంత విద్యుత్ వాడలేదని వారు చెబుతున్నారు. అటు నుంచి అటే విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తున్నారు. అయితే అనర్హుల జాబితాలో ప్రతి మండలం నుంచి వేలాదిగా ఉండడంతో వారు మండల కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించి ఖాతాలో సొమ్ము పడినవారు సంతోషంగా ఉన్నారు. పడని వారు మాత్రం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ముందుగా స్థానిక సచివాలయాల్లో ఆరా తీస్తున్నారు. విద్యుత్ వినియోగం అధికం గా ఉందన్న సమాధానం రావడంతో మండల విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్తున్నారు. తమ కరెంట్ బిల్లు తక్కువగా వచ్చినా.. ఎందుకు ఎక్కువగా చూపారంటూ నిలదీస్తున్నారు. తాము వాడిన విద్యుత్ వినియోగానికి సంబంధించి స్టేట్మెంట్ కోరుతున్నారు. అయితే అది తమ చేతిలో లేదని.. కేవలం 6 నెలలు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వగలమని తేల్చి చెబుతున్నారు. అయితే సచివాలయ సిబ్బంది మాత్రం 12 నెలల స్టేట్మెంట్ అడుగుతున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కారణంతోనే తల్లికి వందనం పథకానికి దూరం కావడంతో.. ప్రభుత్వానికి భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. సచివాలయాల్లో ఫిర్యాదుల విభాగానికి వినతులు ఇచ్చుకోవాలని సూచించింది.ఈనెల 20 వరకు ఫిర్యాదు చేసుకోవచ్చు. 21 నుంచి 28 వరకు ఫిర్యాదులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారు. అప్పుడు అర్హత సాధిస్తే అర్హుల జాబితాలో పేరు చేర్చుతారు. ఈనెల 30న సచివాలయాల్లో అర్హుల జాబితాను ప్రదర్శిస్తారు. జూలై 5న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. అయితే విద్యుత్ వినియోగానికి సంబంధించి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడం, ప్రతిపక్షాలకు ఇది ప్రచార అస్త్రంగా మారడం, గతంలో వైసిపి ఇదే నిబంధనను తెరపైకి తేగా అప్పట్లో వ్యతిరేకించడం? వంటి కారణాలతో ప్రభుత్వం ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ వినియోగానికి సంబంధించి అనర్హులను అర్హులుగా తేల్చి.. వారి ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ఈ విద్యుత్ వినియోగానికి సంబంధించి ఫిర్యాదులను పక్కన పెట్టాలని.. వారందరి ఖాతాల్లో నిధులు జమ చేస్తామని సచివాలయాలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.




# జగన్ కిం కర్తవ్యం



విజయవాడ, జూన్ 19, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై ఈ సారి నేతల నుంచి వత్తిడి ఖచ్చితంగా పెరుగుతుంది. ఉచిత పథకాలను మరింతగా ప్రకటించాలని నేతలు ఇప్పటికే అభిప్రాయపడుతున్నారు. జగన్ హామీల విషయంలో చేతులు ముడుచు కూర్చుంటే ఈసారి కూడా అధికారంలోకి రావడం కష్టమేనని ఇప్పటికే కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఇటువంటి డిమాండ్లు ఊపందుకున్నాయి. జనం నాడిని పట్టి వెళ్లాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామా? లేదా? అన్నది పక్కన పెట్టి అధికారంలోకి రావాలంటే ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వెళ్లడం మంచిదని ఇప్పటికే నేతలు అంటున్నారంటే రానున్న కాలంలో వైసీపీ నేతల నుంచి జగన్ పై మరింత వత్తిడి పెరిగే అవకాశముంది. బీజేపీతో పొత్తుకు జగన్ ప్రయత్నించాలని నెల్లూరు జిల్లాకు చెందిన కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపాయి. ఎందుకంటే ఆయన క్షేత్రస్థాయిలో జరిగిన విషయాలను పసిగట్టి ఆ కామెంట్స్ చేసి ఉండవచ్చు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఎలక్షనీరింగ్ కు కూడా ఇబ్బందులుండవన్న అభిప్రాయం కావచ్చు. ఎన్నికలో తమ హవా కొనసాగాలంటే బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిందేనని ఆయన అన్నారు. అందులోనూ నిజం లేకపోలేదు. ఎందుకంటే బయట నుంచి మద్దతు ఇచ్చే కంటే ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకుంటే తప్పేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. కానీ జగన్ మాత్రం ఒంటరిగానే పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ డిమాండ్ నేతల్లో పెరిగితే ఏం జరుగుతందన్నది మాత్రం చూడాలి.. ఇక అమరావతిపై మాజీ మంత్రి జోగి రమేష్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆయన నేరుగానే చెప్పారు. అమరావతిలో అభివృద్ధి చేయకుండా మూడు రాజధానుల నినాదంతో వెళ్లి పదకొండు సీట్లకే పరిమితం కావడానికి రాజధాని అంశం కూడా ఒక కారణమని ఆయన చెప్పకనే చెప్పారు. అమరావతిని మార్చేది లేదని, రాజధానిగా కొనసాగిస్తామని, మూడు రాజధానుల స్థానంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించి ఎన్నికలకు వెళితేనే ప్రయోజనం ఉంటుందని జోగి రమేష్ అన్నారంటే ఆ విషయంలోనూ జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అన్నచర్చ జరుగుతుంది. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లా వైసీపీ నేతల్లో ఇదేరకమైన అభిప్రాయం ఉందంటున్నారు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కూడా ఉచిత హామీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల ప్రచారంలోనే తాను జగన్ కు చెప్పానని, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పిస్తానని చెప్పాలని, మ్యానిఫేస్టోలో చేర్చాలని చెబితే అందుకు జగన్ అంగీకరించలేదన్నారు. ఫలితంగా చంద్రబాబు ఆ నినాదం అందుకుని విజయం సాధించారని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. 2014 ఎన్నికల్లోనూ రైతులకు రుణమాఫీ విషయంలో హామీ ఇవ్వాలని కోరామని, అప్పుడు కూడా జగన్ అంగీకరించకపోవడంతో పార్టీ ఓటమిపాలయిందని, ఉచిత హామీల విషయంలో ఈసారి జగన్ తన వైఖరి మార్చుకోక తప్పదంటున్నారు. ఎందుకంటే అధికారంలోకి రావాలంటే ఉచిత హామీలు ఇవ్వాలని నేతలు ఖచ్చితంగా వత్తిడి తెస్తారన్నది వాస్తవం. ఈసారి అధికారంలోకి రాకుంటే ఇబ్బందులు తప్పవని అందుకు చంద్రబాబుకు మించి హామీలు ఇవ్వాలని జగన్ పై వత్తిడి తెస్తారన్నది వాస్తవం.

# తమ్ముడు పై అన్నదమ్ముల దాడి

మొగల్తూరు,మానవత్వం , రక్తసంబంధాన్ని మరిచి ఆస్తికోసం విలువలను కూడా పక్కనపెట్టి తోబుట్టిన సోదరుని నడి రోడ్డుమీద కు ఈడ్చి కర్రలతో చితకబాదారు.. పరిసర చుట్టుపక్కల వాళ్ళు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారిని పక్కకు గెంటి నలుగురు అన్నదమ్ములు తమ్ముడ్ని కిందపడేసి విచక్షణ రహితంగా కొట్టారు .ఈ సంఘటన పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామంలో చోటు చేసుకుందికాళీపట్నం గ్రామానికి చెందిన కౌరు కాలికేశ్వరరావుకు ఐదుగురు కుమారులు చిన్న కుమారుడైన కౌరు మణి బాబు కు పది సెంట్లు స్థలాన్ని ఇచ్చాడు ఐదు సెంట్లు స్థలం

ఇచ్చిన అన్నదమ్ములు మిగిలిన ఐదు సెంట్లు ఇవ్వడం లేదు ఇలా అడిగినప్పుడల్లా తమ్ముడ్ని నలుగురు కలిసి కొడుతున్నారు బుధవారం... దంపతులిద్దరూ స్థలాన్ని అడగ్గా తమ్ముడు పై నలుగురు అన్నదమ్ములు వారి పిల్లలు విరుచుకుపడ్డారు రోడ్డుమీద పడేసి కర్రలతో కొట్టారు. ఇంటికి వెళ్లి మరదల పై కూడా చేయి చేసుకున్నారు దీన్ని అడ్డుకునేందుకు వెళ్లిన స్థానికులను కూడా పక్కకు లాగేసారు తీవ్రంగా గాయపడిన కౌరు మణి బాబును స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మొగల్తూరు పోలీసులు కేసు నమోదు చేసి విచక్షణారహితంగా నడిరోడ్డు మీద కొట్టిన కౌర్ శీను, భాస్కర్, మురళి, రామకృష్ణ, రంగా, అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాయలసీమలో కూటమి డేంజర్

అనంతపురం, జూన్ 19, రాయలసీమలో( కూటమి డేంజర్ జోన్ లో ఉందా? అక్కడ కూటమి ఎమ్మెల్యేలపై వ్యతిరేకత పెరిగిందా? వచ్చే ఎన్నికల్లో వారు గెలవడం కష్టమా? ఇటీవల ఓ సర్వేలో ఇదే అంశాలు వెల్లడయ్యాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే మాత్రం వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి పరిణామాలు. సహజంగానే రాయలసీమ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతం. 2014, 2019 ఎన్నికల్లో రాయలసీమలో స్పష్టమైన మెజారిటీ సాధించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కూటమి దాదాపు స్వీప్ చేసినంత పని చేసింది. కడప జిల్లాలో సైతం ఆ పార్టీకి ఎదురు దెబ్బ తప్పలేదు. కర్నూలు, చిత్తూరు జిల్లాలో రెండేసి స్థానాల్లో సరిపెట్టుకుంది. అయితే మునుపెన్నడూ లేనివిధంగా కూటమి కట్టడంతోనే టిడిపి ఘన విజయం సాధించింది. అయితే అదే పట్టు కొనసాగించాలని చూస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో కూటమి నేతల మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవే ప్రతికూలత చూపుతున్నాయి.కడప జిల్లాల్లో కూటమి నేతల మధ్య సమన్వయం లేదు. కడప జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి దూకుడుగా ఉన్నారు. అదే స్థాయిలో ఆ నియోజకవర్గంలో విభేదాలు ఉన్నాయి. ఇక బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సొంత పార్టీ నేతలతో విభేదాలు పెంచుకుంటున్నారు. ముఖ్యంగా ఎంపీ సీఎం రమేష్ తో ఆయనకు విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరోవైపు స్థానికంగా ఉన్న పరిశ్రమల యాజమాన్యాలకు బెదిరిస్తున్నారు అన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. దీంతో ఆయన తీరుతో రాయలసీమ బిజెపి నేతలు విభేదిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అందుకే కడప జిల్లాలో మొన్నటి గెలుపు శాశ్వతం చేసుకోవడంలో కూటమి వెనుకబడిందన్న ప్రచారం జరుగుతోంది.కొన్ని నియోజకవర్గాల్లో. అనంతపురం జిల్లాలో పరిస్థితి బాగానే ఉన్నా కొన్ని నియోజకవర్గాల విషయంలో మాత్రం.. పరిస్థితి చేయి దాటుతున్న టాక్ వినిపిస్తోంది. కూటమి నేతల మధ్య ఇక్కడ సమన్వయం లేదు. ఈ పరిస్థితి కారణంగానే కొన్ని నియోజకవర్గాల్లో విభేదాలు బయటకు వస్తున్నాయి.




# నితీష్ రెడ్డి, కరుణ్ నాయర్ ఔట్.. ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ఇదే!

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శుక్రవారం(జూన్ 20) లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో



ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ నేపథ్యంలో సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్‌లకు అవకాశం దక్కింది. అయితే తొలి టెస్ట్‌లో టీమిండియా కాంబినేషన్ ఎలా ఉ ంటుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌క వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ స్థానాలను ఎవరు భర్తీ చేస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. అనుభవంతో పాటు స్వింగ్ బాల్స్‌ను సమర్థవంతంగా ఆడగలిగే నైపుణ్యం కలిగిన కేఎల్ రాహుల్‌ను ఓపెనర్‌గా ఆడించనుంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కూడా కలిసిరానుంది. మూడో స్థానంలో సాయి సుదర్శన్, నాలుగో స్థానంలో శుభ్‌మన్ గిల్, ఐదో స్థానంలో కరుణ్ నాయర్ బరిలోకి దిగనున్నారు. అయితే కరుణ్ నాయర్‌కు గాయమైనట్లు వార్తలు వస్తున్నాయి. నెట్స్‌లో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్ పక్కటెముకలకు బలంగా తాకింది. అయితే గాయం తీవ్రత ఎక్కువగా లేదని తెలుస్తున్నా.. ముందస్తు చర్యల్లో భాగంగా పక్కనపెట్టవచ్చనే అభిప్రాయం కలుగుతోంది. ఒకవేళ కరుణ్ నాయర్ ఆడకపోతే అతని స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ లేదా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగవచ్చు. ఎక్స్‌ట్రా స్పిన్నర్ అవసరం అనుకుంటే వాషింగ్టన్ సుందర్‌ను ఆడించవచ్చు.వికెట్ కీపర్ రిషభ్ పంత్ 6వ స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. అయితే లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం పంత్‌ను అప్‌ది ఆర్డర్ ఆడించే ఛాన్స్‌లు కూడా ఉన్నాయి. ఏకైక స్పిన్నర్ రవీంద్ర జడేజా ఆడనుండగా.. పేస్ ఆల్‌రౌండర్‌గా శార్దూల్ ఠాకూర్ బరిలోకి దిగనున్నాడు. ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్‌లో శార్దూల్ ఠాకూర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ఈక్రమంలోనే నితీష్ స్థానంలో శార్దూల్‌ను ఆడించనున్నారు. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిధ్ కృష్ణలు ఆడనున్నారు. ఇంగ్లండ్ కండీషన్స్ నేపథ్యంలో టీమిండియా ముగ్గురు పేసర్లు, ఒక స్పిన్నర్‌తో ఆడనుంది. ఓ పేస్ ఆల్‌రౌండర్ నాలుగో బౌలర్‌గా సేవలందించనున్నాడు. ఇక ఇద్దరు స్పిన్నర్లు కావాలనుకుంటే మాత్రం కుల్దీయాదవ్ తుది జట్టులోకి వస్తాడు. అప్పుడు ఓ బ్యాటర్‌పై వేటు పడుతుంది. కానీ కండిషన్స్ నేపథ్యంలో ఒక్క స్పిన్నర్‌తోనే ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

భారత్ తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్/ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్(కీపర్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిధ్ కృష్ణ.

ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన భారత జట్టు:శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, కుల్దీప్ యాదవ్.

# టీమిండియాకు బిగ్ షాక్.. స్టార్ ప్లేయర్‌కు గాయం!



ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ నెట్స్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రసిధ్ కృష్ణ వేసిన బంతి కరుణ్ నాయర్‌కు బలంగా తాకినట్లు సమాచారం. దీంతో అతని పక్కటెముకలకు గాయమైందని వార్తలు వస్తున్నాయి. ఈ గాయం ధాటికి అతను ఇబ్బంది పడ్డాడని, ఆ తర్వాత మరోసారి బ్యాటింగ్ చేశాడని తెలుస్తోంది. అయితే గాయం తీవ్రత ఎక్కువైతే అతను తొలి టెస్ట్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో టీమిండియాకు కరుణ్ నాయర్ చాలా కీలకం. అతనికి కూడా ఈ సిరీస్ చాలా ముఖ్యం. 8 ఏళ్ల తర్వాత అతను మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. కరుణ్ నాయర్ చివరిసారిగా 2017లో టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఈ మధ్య దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన కరుణ్ నాయర్.. సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియా పిలుపును అందుకున్నాడు.కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం కూడా ఉండటంతో సెలెక్టర్లు అతనికి అవకాశం ఇచ్చారు. 2023, 2024 కౌంటీ ఛాంపియన్‌షిప్ సీజన్లలో నార్తంప్టన్ షైర్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 10 మ్యాచ్‌ల్లో 736 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ కూడా ఉంది. రంజీ ట్రోఫీలో విదర్భ తరఫున 16 ఇన్నింగ్స్‌ల్లో 863 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉ న్నాయి. విజయ్ హజారే ట్రోఫీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 779 పరుగులు చేశాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 6 ఇన్నింగ్స్‌ల్లో 255 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఐపీఎల్ 2025 సీజన్‌లో కూడా అవకాశం అందుకున్న కరుణ్ నాయర్.. మెరుగైన ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించి సూపర్ జోష్‌లో ఉన్నాడు. లీడ్స్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేయాలంటే.. కరుణ్ నాయర్ ఆడటం కీలకం. ఈ క్రమంలోనే అతని గాయం వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# భారత్‌కు తొలి పరీక్ష..! రేపటి నుంచి ఇంగ్లండ్‌తో టెస్ట్.. హెడింగ్లీ పిచ్ రిపోర్ట్ ఇదే..!

టీమిండియా?ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్నది. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో శుక్రవారం నుంచి తొలి టెస్ట్ మొదలవనున్నది. ఇప్పటికే భారత జట్టు లీడ్స్ చేరగా.. ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు హెడింగ్లీలోనే శిబిరం ఏర్పాటు చేసుకున్నది. ఈ నేపథ్యంలో హెడింగ్లీ పిచ్ స్వభావం ఎలా ఉంటుందనే దానిపై చర్చ మొదలైంది. లీడ్స్ గ్రౌండ్ హెడ్




రిచర్డ్ రాబిన్సన్ వివరాలు వెల్లడించారు. 'ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉంది. ఫలితంగా మంచి బ్యాటింగ్ పిచ్ తయారైంది. తొలి రోజు పేసర్లకు సహకరిస్తే, ఆపై పిచ్ నెమ్మదిగా మారే అవకాశం ఉంది' అని వెల్లడించారు. ఇంగ్లాండ్ జట్టు అనుసరిస్తున్న 'బజ్‌బాల్' ఆటశైలికి అనుకూలంగా ఉంటుందన్నారు. అయితే, ఈ పిచ్ యువ భారత బ్యాటింగ్ లైనప్‌కు పరీక్షగా మారవచ్చని రాబిన్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.గతంలో ఈ మైదానంలో భారత్ ఎక్కువగా మ్యాచ్‌లు ఆడకపోవడం, ఈసారి టెస్ట్ సిరీస్ తొలి మ్యాచ్ ఇక్కడే జరగడం విశేషం. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్‌లో జడేజా, కేఎల్ రాహుల్ వంటి సీనియర్లు కీలక పాత్ర పోషించనున్నారు. యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్‌లకు కీలక అవకాశంగా మారనుంది. ఇదిలా ఉంగా.. తొలి టెస్టు ఇప్పటికే ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లండ్ ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు పేస్ ఆల్‌రౌండర్లు, ఒకే ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగనుంది. జాక్ క్రాలె, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌కు జట్టులో చోటు కల్పించింది. మరో వైపు భారత జట్టు కూర్పుపై కసరత్తు చేస్తున్నది.

# రోహిత్ కాదు.. కోహ్లీ రిటైర్మెంట్ వల్లే టీమిండియాకు నష్టం: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌పై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ జెఫ్రీ బాయ్‌కాట్ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మానసికంగా అలసిపోవడంతోనే కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడని ఓ దినపత్రికకు రాసిన కాలమ్‌లో పేర్కొన్నాడు. కోహ్లీ రిటైర్మెంట్ టీమిండియాకు కోలుకోని దెబ్బ అని అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ కూడా రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ.. కోహ్లీ గైర్హాజరే టీమిండియాకు నష్టం చేస్తుందని అభిప్రాయపడ్డాడు. కోహ్లీ గైర్హాజరీ ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా విజయవకాశాలను ప్రభావితం చేస్తుందన్నాడు.'విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవ్వడం టీమిండియా విజయవకాశాలపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఇంగ్లండ్ పర్యటనలో కోహ్లీ లేకుండా ఆడటం టీమిండియా సవాలే. ఎందుకంటే కోహ్లీ మూడు ఫార్మాట్లలో అత్యుత్తమ బ్యాటర్. గత కొన్నేళ్లుగా భారత్ తీరికలేని క్రికెట్ ఆడుతోంది. దాంతో విరాట్ కోహ్లీకి తగినంత విశ్రాంతి లేకుండా పోయింది. దాంతో అతను మానసికంగా అలసిపోయాడు. ఎంత ప్రతిభ, అనుభవం ఉన్నా.. మానసిక ప్రశాంతత లేకుంటే త్వరగా అలసిపోతారు. కోహ్లీ విషయంలో ఇదే జరిగింది. రోహిత్ గొప్ప బ్యాటర్ అయినప్పటికీ అతని టెస్ట్ రికార్డ్ అంత గొప్పగా ఏం లేదు. పైగా అతను కొన్నేళ్లుగా నిలకడలేమి ప్రదర్శన కనబరుస్తున్నాడు. అందుకే రోహిత్ రిటైర్మెంట్ భారత జట్టుకు పెద్దగా నష్టం చేయకపోయినా..కోహ్లీ రిటైర్మెంట్ టీమిండియాపై తీవ్ర ప్రభావం చూపనుంది.'అని బాయ్‌కాట్ తన కాలమ్‌లో రాసుకొచ్చాడు.శుభ్‌మన్ గిల్.. ఈ ఎక్స్‌ట్రాలే వద్దు! నువ్వేం తోపు కాదు!శుభ్‌మన్ గిల్.. ఈ ఎక్స్‌ట్రాలే వద్దు! నువ్వేం తోపు కాదు!బాయ్‌కాట్ చెప్పినట్లుగా గత కొన్నేళ్లుగా టీమిండియా తీరిక లేని క్రికెట్ ఆడుతోంది. బ్రాడ్‌కాస్టర్స్, ప్రకటనదారుల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో టీమిండియా ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతోంది. ఏడాదిలో 9-10 నెలలు అంతర్జాతీయ క్రికెట్ ఆడుతుండగా.. మరో రెండు నెలలు ఐపీఎల్ ఆడుతున్నారు. కోహ్లీ.. కొన్ని సిరీస్‌లకు దూరంగా ఉన్నా.. 8 నెలల పాటు క్రికెట్ ఆడేవాడు. ముఖ్యంగా టెస్ట్ సిరీస్‌లు, ఐసీసీ టోర్నీలు, ఐపీఎల్ వంటి వాటిని ఖచ్చితంగా ఆడేవాడు. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ ఆట గాడి తప్పింది. వరుస వైఫల్యాలతో అతను తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. చివరకు ఆట నుంచి తప్పుకున్నాడు.

# తొలి టెస్ట్.. ఫ్రీగా ఎలా చూడాలంటే..?





భారత్ వర్సెస్ ఇంగ్లండ్ ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు రంగం సిద్ధమైంది. మరికొద్ది గంటల్లో లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. అయితే లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్ భారత కాలమానం ప్రకారం ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఏ ఛానెల్‌లో మ్యాచ్‌లు వస్తాయి, ఫ్రీగా ఎలా చూడాలనే పూర్తి వివరాలను తెలుసుకుందాం.భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్ట్ హెడింగ్లీలోని లీడ్స్ మైదానం వేదికగా జరగనుంది. శుక్రవారం(జూన్ 20) ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ ఐదు రోజుల పాటు జరగనుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా ఈ మ్యాచ్ ఆడనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా టీమిండియా ఆడే తొలి సిరీస్ ఇదే.భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుంది. అరగంట ముందుగానే టాస్ వేయనున్నారు. ఈ మ్యాచ్‌లను ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ జియో హాట్‌స్టార్, సోనీ లివ్‌తో పాటు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్స్‌లో చూడవచ్చు. డీడీ స్పోర్ట్స్‌లో ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండా ఈ మ్యాచ్‌లను వీక్షించవచ్చు. సాధారణంగా విదేశీ గడ్డపై జరిగే మ్యాచ్‌లను డీడీ స్పోర్ట్స్‌లో ప్రసారం చేయరు. కానీ ఈ సిరీస్‌ను ఫ్రీగా ప్రసారం చేయనున్నారు.ఈ మ్యాచ్‌కు బరిలోకి దిగే తుది జట్టును ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు(ఈసీబీ) ఇప్పటికే ప్రకటించింది. 11 మంది సభ్యుల వివరాలను వెల్లడించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలో బరిలోకి దిగనుంది. భారత్ తమ తుది జట్టును ఇంకా ప్రకటించలేదు. టాస్ సమయంలోనే వెల్లడించే ఛాన్స్ ఉంది.

ఇంగ్లండ్: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(కీపర్), బెన్ స్టోక్స్(కెప్టెన్), క్రిస్ వోక్స్, జోష్ టోంగ్, బ్రైటన్ కార్స్, షోయబ్ బషీర్.

భారత్ తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కరుణ్ నాయర్, రిషభ్ పంత్(కీపర్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిధ్ కృష్ణ.

# యశస్వి జైస్వాల్‌ను కుక్కతో పోల్చిన ఆసీస్ మాజీ క్రికెటర్.. ఫ్యాన్స్ ఫైర్!

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. జైస్వాల్‌ను కుక్కతో పోల్చాడు. ఈ వ్యాఖ్యలపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జైస్వాల్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు. యశస్వి జైస్వాల్ ఆటతీరును కొనియాడుతూ గిల్‌క్రిస్ట్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా వెళ్లిన విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా మొదలయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు కూడా తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఆడమ్ గిల్‌క్రిస్ట్.. యశస్వి జైస్వాల్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు.ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియాకు జైస్వాల్ కీలకంగా మారుతాడని, అతను టీమిండియా తదుపరి స్టార్ అని కొనియాడాడు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా మిచెల్ స్టార్క్‌తో జైస్వాకు జరిగిన మాటల యుద్ధాన్ని ప్రస్తావిస్తూ 'ప్రతీ కుక్కకూ ఓ రోజు వస్తుంది'అనే సామెతను ఉపయోగించాడు. ఆ రోజు స్టార్క్‌పై జైస్వాల్ పైచేయి సాధించి అద్భుతంగా ఆడాడని, అది అతని రోజని గిల్‌క్రిస్ట్ చెప్పుకొచ్చాడు.'యశస్వి జైస్వాల్.. టీమిండియా తదుపరి సూపర్ స్టార్. విదేశాల్లో ఎలా ఆడాలో భారత ఆటగాళ్లకు చూపించాడు. ఓవర్‌సీస్ కండిషన్స్‌లో అతను ఇంకాస్త మెరుగైన ప్రదర్శన చేయాలి. క్రీజులో ఎక్కువ సమయం గడపాలి. ఓపికగా బ్యాటింగ్ చేయాలి. ఇంగ్లండ్ పర్యటనలో మెరుగ్గా రాణిస్తాడని ఆశిస్తున్నా. ఆస్ట్రేలియా పర్యటనలో స్టార్క్-జైస్వాల్ మధ్య నెలకొన్న వివాదం క్రికెట్ పరంగా మంచిదే. ఆటలో ఇలాంటి ఘటనలు సహజం. ప్రతీ కుక్కకూ ఒక రోజు వస్తుంది.

# ఆటపాటలతో మానసిక వికాసం

పబ్‌జీ గేమ్‌ను ఆడుతూ, దానికి బానిసలుగా మారి, చావ్ణను కొనితెచ్చుకుంటున్నారు చాలామంది. ఇది వరకు స్కూల్స్‌లో కనీసం ఒక గంట పి.టి అవర్ ఉండేది. ఆ సమయంలో ఎవరికి నచ్చిన ఆటలు వారు ఆడుకునేవారు. ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా స్కూళ్లలో లేదు. సరే ఇంటికి వచ్చాక ఆడుకుందామంటే ట్యూషన్స్, డాన్స్ క్లాసులకు వెళ్లి వచ్చేసరికి భోజనం చేసే సమయం అవ్ణతుంది. ఆ సమయంలో ఆడుకునే ఆలోచన, శక్తి, ఉత్సాహం పిల్లలకు ఉన్నా ఆడించే మనసు పెద్దలకు ఉండటం లేదు. బయటకు పంపించరు కూడా. ఆడుకోవడానికి వచ్చిన పిల్లలను తిట్టే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. పిల్లలకు వేసవి సెలవ్ణలు ముగించుకుని స్కూళ్లకు వెళ్తున్నారు. మళ్లీ బడిగంటలు మోగాయి. కొందరు పిల్లలు ఇష్టంగా స్కూలుకు వెళ్తుంటే, మరికొందరు ఏడుస్తూ వెళ్లనని మారం చేస్తూ, తల్లిదండ్రులకు మూడుచెరువ్ణల నీటిని తాగిస్తున్నారు. స్కూల్ అనగానే ఆటపాటలు బంద్ అనుకుంటారు. కానీ సాయంకాలం ఒక గంటసేపైనా పిల్లలు ఆడుకునేందుకు తల్లిదండ్రులు ఇష్టపడుతున్నారు. ఎందుకంటే క్రీడలు పిల్లల మానసికవికాసానికి దోహదం చేస్తుంది. స్కూల్లో, ఇంటిఆవరణంలో ఒక గంటసేపు అయినా ఆడుకోవడం మంచిదని నిపుణులు అంటున్నారు. గ్రామాల్లోని పిల్లలు కొంతవరకు ఆడుకుంటున్నారు. కానీ పట్టణాలు, నగరాల్లోని విద్యార్థులు, పిల్లలు పెద్దగా కనిపించడం లేదు. కారణం వారు గ్యాడ్జెట్లు, కేఫ్‌లలో తమ సమయాన్ని గడుపుతున్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌లతో నాలుగుగోడల మధ్యే ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. తల్లిదండ్రులు కూడా ఉద్యోగాలు వెళ్లడం, పిల్లల్ని బయటికి వెళ్లనీయకుండా, ఇంటిపట్టునే సురక్షితంగా ఉండేందుకు కంప్యూటర్లు, టీవీలు, ఆన్‌లైన్ గేమ్స్‌లతో గడపమని చెబుతున్నారు. దీంతో వారు ప్లేగ్రౌండ్‌కు వెళ్లి, శారీరకంగా శ్రమపడుతూ, ఆడుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అందుకే గ్రామాల్లోని పిల్లలతో పోల్చుకుంటే, పట్టణాల్లోని పిల్లలకు ఊబకాయం వస్తున్నది. క్రీడలు పిల్లల మానసిక వికాసానికి దోహదం చేస్తుంది. బాల్యం అమూల్యమైన వరం. తిరిగిరాని వసంతం. అందుకే అంటారు పసితనం-పసందైన వయస్సు అని. మనం కొన్నేళ్ల క్రితంలోకి వెళ్లిపోతే చిన్నతనపు జ్ఞాపకాలెన్నెన్నో కళ్లముందు ప్రత్యక్షమవ్ణతాయి. బడి నుండి రాగానే పుస్తకాల సంచిని పక్కన పెట్టేసి?చుట్టుపక్కల పిల్లలతో ఆటల్లో మునిగిపోయేవాళ్లం. అమ్మమ్మలో, బామ్మలో, మరి అమ్మలో ఇక చాలు ఇంటికెళ్లండి పిల్లలు అంటూ నేస్తాలను సాగనంపి మనల్ని ఇళ్లకి ఈడ్చుకెళ్లేవారు. తాడాట, ఉప్పలకుప్ప, తొక్కుడు బిళ్ల, ఏడుపెంకులాట ఇలా ఏ ఆటవస్తువ్ణలు అవసరం లేకుండా చుట్టూ ఉన్న పరిసరాలలో మనకు దొరికిన వాటితో ఆడుకునేవాళ్లం. ఇది కాకుండా పండగలకు ప్రత్యేకమైన ఆటలుండేవి. సంక్రాంతి గొబ్బిళ్లో?గొబ్బిళ్లు అంటూ గొబ్బెమ్మల చుట్టూ ఆడిపాడేవాళ్లం. ఇక దసరాకి ఇంటింటికి వెళ్లి వసంతం జిమ్ముతూ పప్పుబెల్లాలు పెట్టమని అల్లరిచేసేవాళ్లం. ఇక అట్లతద్దికి చెప్పనక్కర్లేదు. ఉయ్యాలూగడం, దాగుడుమూతలు, బొమ్మలపెళ్లిళ్లు చేసి బుజబుజ రేకుల పిల్లుంది అంటూ ఆడపెళ్లివారమంటూ చిందులేసేవారం. ఇక నీడపట్టున కూర్చుని ఆడమంటే చింతగింజలు, వామనగుంటలు, వైకుంఠపాళి, అష్టాచెమ్మా ఇవన్నీ మధురానుభూతులు. ఇక ఇప్పటిరోజుల్లోకి వస్తే మన పిల్లలకు ఈ ఆటలాడే సమయం లేదు సరికదా. ఇలాంటి ఆటల ముచ్చట్లు చెప్పుదామన్నా వారికి వినే తీరిక కూడా లేదు. వ్యక్తిత్వ, మానసిక వికాసాలకు ఆటలు తోడ్పడతాయి అని చెపుతూనే విద్యాసంస్థలు కూడా ఈ పోటీకి దీటుగా పిల్లల్ని తీర్చిదిద్దే క్రమంలో ఆ భర్తీని పూరించలేకపోతున్నాయి.



పబ్‌జీ గేమ్‌ను ఆడుతూ, దానికి బానిసలుగా మారి, చావ్ణను కొనితెచ్చుకుంటున్నారు చాలామంది. ఇది వరకు స్కూల్స్‌లో కనీసం ఒక గంట పి.టి అవర్ ఉండేది. ఆ సమయంలో ఎవరికి నచ్చిన ఆటలు వారు ఆడుకునేవారు. ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా స్కూళ్లలో లేదు. సరే ఇంటికి వచ్చాక ఆడుకుందామంటే ట్యూషన్స్, డాన్స్ క్లాసులకు వెళ్లి వచ్చేసరికి భోజనం చేసే సమయం అవ్ణతుంది. ఆ సమయంలో ఆడుకునే ఆలోచన, శక్తి, ఉత్సాహం పిల్లలకు ఉన్నా ఆడించే మనసు పెద్దలకు ఉండటం లేదు. బయటకు పంపించరు కూడా. ఆడుకోవడానికి వచ్చిన పిల్లలను తిట్టే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. కాని రోజులో కనీసం ఒక అరగంట అయినా వారు ఆడుకుంటుంటే వారి మానసిక వికాసం బాగా అభివృద్ధి చెందుతున్నదని మనోవికాసనిపుణులు అంటున్నారు. దీన్ని నమ్మి కొన్ని అపార్టుమెంట్లో కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను రోజూ ఓ గంట ఖచ్చితంగా ఆటలకి పంపాలని నిర్ణయించుకుని, ఆవిధంగా పంపుతున్నారు. ఇలా ప్రతి తల్లితండ్రులు ఆలోచిస్తే పిల్లల మానసిక వికాసం బాగుంటుంది. ఆటలు ఆడడం వల్ల టీమ్ మేనేజ్‌మెంట్, షేరింగ్, కలిసిమెలిసి ఉండటం లాంటివి వారికి చాలా విషయాలు తెలుస్తాయి. ఒక గంట ఆడుకుని వచ్చి, కాస్త ఫ్రెష్ అయ్యి చదువ్ణకు కూర్చుంటే ఎసైన్‌మెంట్స్ తొందరగా పూర్తిచేసున్నారు పిల్లలు అని కొంతమంది తెలిపారు. అదే ఆటలు వద్దు అంటే? ఆ టైము చదువ్ణకు కేటాయించరు సరికదా?కంప్యూటర్ గేమ్‌లు, టివిషోల ముందు కూర్చోవడం కాసేపటి తరువాత టీవి, కంప్యూటర్ ఆఫ్ చెయ్యమంటే వారు విసుగ్గా, కోపంగా, హైపర్‌గా మారడం మేం గ్రహించామని కూడా కొంతమంది తల్లితండ్రులు చెబుతున్నారు. ఆటలాడి వచ్చాక ఉల్లాసంగా మెదడు కూడా చాలా చురుగ్గా పనిచేస్తుంది. శారీరక అలసట ఆరోగ్యానికి మంచిది. ఇప్పటి పిల్లల్లో చిన్నతనంలో వచ్చే ఊబకాయ శరీరాన్ని కూడా తగ్గిస్తుంది. కొద్దిగా సమయపాలన ఉండి, సానుకూలంగా ఆలోచించి, క్రమబద్ధీకరించుట ద్వారా ఎంత సిలబస్, ప్రాజెక్టులు ఉన్నా, ఓ గంట ఆటలకి కేటాయించి వారిని ఆ దిశగా ప్రోత్సహించాలి. నేటి బాలలని రేపటి శక్తివంతమైన, ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం ప్రతి తల్లితండ్రుల బాధ్యత. అందుకే మీ పిల్లల్ని మీ అపార్టుమెంట్ కార్‌పార్కింగ్‌ల చుట్టూనో, దగ్గరలోని పార్కులోనో, ఖాళీ స్థలాలలోనే ఆడుకోవడానికి వెడతామంటే, వద్దనకండి. చక్కగా తీరిక చిక్కితే మీరూ ఒక బ్యాటు పట్టుకునో, సైకిల్ తొక్కుతూనో వారితో కొంత సేపు గడిపి అలా బాల్యం లోకి తొంగి చూసి మురిసి పోండి. మరి మీ అందరూ ఆటలకి సిద్ధమే నా! రండి పిల్లల్ని ఆడనిద్దాం.

# మహిళలకు ఇబ్బంది లేకుండా..

మమతకు కొత్తగా పెళ్లై అత్తింటికి వెళ్లింది. అది ఒక గ్రామం. ఇంట్లో మరుగుదొడ్డి అవకాశం లేదు. దీంతో ఆమెకు బయటకు వెళ్లాలంటే అదోలా అనిపించేది. ఎప్పుడూ ఆమె ఆవిధంగా వెళ్లలేదు. దీంతో ఆమెకు అత్తింట్లో ఉండాలంటేనే అయిష్టత పెరగసాగింది. ఇదే విషయం పుట్టింటికి చెప్పింది. మమత తల్లిదండ్రులే కాస్త డబ్బు సాయం చేసి, అత్తింట్లో మరుగుదొడ్డిని నిర్మించారు. ఇది ఆమె సాధించిన విజయం. ఆడవారికి బాత్‌రూమ్‌లు లేవనో, మరుగుదొడ్లు చాలవనో ఏ రాజకీయవేత్త దృష్టికో తీసుకెళ్తే ఒకటో,రెండో సామూహిక మరుగుదొడ్లు మంజూరు చేశామని చెప్పేసి దానికో భారీఎత్తున శంకుస్థాపన కార్యక్రమాలు శిలాఫలకాలకు కొబ్బరి కాయలు కొట్టడాలు షరామామూలే. అవి పూర్తయ్యాయో లేదో. పూర్తయితే మహిళలకు సౌకర్యంగా ఉన్నాయో లేదో రోజువారీ శుభ్రతా నిర్వహణ జరుగుతుందో లేదో అని పరకాయించేవారే ఉండరు. ఆ మహిళల్లో మాత్రం ప్రభుత్వ నిర్వాకానికి సిగ్గుపడి మళ్లీ నోరెత్తరు. దేశమంతటా ఇదే పరిస్థితి. మహిళలకు, బాలికలు చెప్పుకోలేని సమస్యలెన్నో ఉంటాయి. వాటి గురించి ఆలోచించి ఉద్యమించే మహిళా సంఘాలూ తక్కువే. ఇటీవల ఓ సర్వేలో పాఠశాలకు కెళ్లే బాలికలకు నాప్‌కిన్స్ అంటే తెలియవని వెల్లడైంది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులు చూస్తే ఏటా సకాలంలో బాలికలకు నాప్‌కిన్‌లు అందిస్తున్నట్లే ఉత్తర్వులుంటాయి. అమలు సంగతి, ఆచరణ సంగతి ఆ లోగుట్టు పెరుమాళ్ల కెరుకే. ఇక గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లు లేక



మహిళలు ఎన్ని ఇబ్బందులు పడ్తున్నారో ఇల్లు దాటి రోడ్లు మీదకు రావాలంటే ఎంత సిగ్గుపడుతున్నారో ఊహించుకుంటే ఏమాత్రం అర్థంకాని విషయం కాదు. తీరా మరుగుదొడ్ల కెళ్తే అక్కడ భద్రతా సమస్య. నమోదవ్ణతున్న అత్యాచారాల్లో కొన్ని మహిళలు మరుగుదొడ్లకు వెళ్తున్నపుడే అని చదువ్ణతుంటే సభ్యసమాజం సిగ్గుతో తలదించు కోవాల్సిందే. ఈసారి అక్కడ అత్యధిక మహిళలు ఎన్నిక కావడంతో తమ తొలియత్నంగా మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యంపై శంఖం పూరించారు.

# ప్రేమలోనే భక్తి ఉంది

నూనె తలకు రాసుకొని సీసాకు మూతపెట్టడం మరచిపోతూ ఉంటారు కొందరు. స్నానాల గదికి వెళ్లే ముందు లైట్ వేసుకొని, తిరిగి వచ్చిన తరువాత స్విచ్‌ఆఫ్ చేయటం మరిచిపోతారు మరికొందరు. ఇక, కళ్ళజోళ్లు మరిచిపోయేవారు, చేతిగుడ్డలు పడేసుకొనే వారైతే లెక్కకు అందని సంఖ్యలో ఉంటారు. రోజూ ఇలా జరుగుతూ ఉండినా, అప్పటికి అదే క్రొత్త అన్నట్లు ఉంటుంది. ఇది అలవాటు సృష్టించిన దుస్థితియో, లేదా అయోమయం కల్పించిన పరిస్థితియో అనేది వేరే విషయం. కాని, మనకే నచ్చని ఈ విషయం నుండి విడిపడటానికి చాలాకాలం పడుతుంది. సామాన్య విషయాలే ఇలా ఉన్నాయి. ఒక్క క్షణాన ఎవరో వచ్చి "తత్వమసి నీవే బ్రహ్మము అనగానే జీవత్వము జారిపోతుందా? ఆంతర్యం నుండి పారిపోతుందా? ఇదేమన్నా గారడివిద్యనా? చాలాకాలం ఒక గాడిలో పడి ప్రయాణం చేస్తేగాని భ్రమ తొలగదు. ప్రేమ కలగదు. బహుకాల సంస్కారాలు, బహుకాల సాధనల వల్లనే పోతాయి. నీవ్ణ బ్రహ్మవే. ప్రతిబంధకాలు ఎవరివి? నీవ్ణ సృష్టించుకున్నవే. వాటిని అలాగే ఉంచుకొని, బ్రహ్మంగా ఊరేగాలంటే సాధ్యమా? ఆలోచన ఒక్కటే సరి పోదు. ఆచరణ కూడా ఉండాలి. బహిరంగ సాధనతో పాటు అంతరంగ సాధన కూడా సాగుతూ ఉండాలి. "నాకు అంతా తెలుస్తూనే ఉంది. శాస్త్రం అర్థం అవ్ణతూనే ఉంది. కాని మనస్సు భగవంతుని మీద క్షణం నిలవటం లేదు. ప్రతిక్షణం పరుగులే ఇవీ ఫిర్యాదులు. మనస్సు పరుగులెత్తుతూ ఉంది అనేది వాస్తవమే. కాని, మనస్సు భగవంతునికి దూరంగా పరుగులెత్తుతూ ఉంది అనేది సత్యం కాదు. ఎంత దూరం పరుగులెత్తినా మనస్సు చైతన్యానికి దూరంగా పరుగులెత్తలేదు. చైతన్యం ఎవరో కాదు. భగవంతుడే. అనంతుడైన భగవంతునికి మనస్సు దూరంగా వెళ్లలేదు అనే సత్యం వంటపడితేనే శాస్త్ర అర్థమయిందని నిశ్చయం. ఇంత సుస్పష్టంగా, స్వచ్ఛంగా కనిపిస్తున్న సత్యం నిజజీవితంలోకి, నిత్య జీవితంలోకి రావటం ఎంత దుర్లభంగా ఉందో చూశారా? పామరులు సరే, శాస్త్రాధ్యయనం చేసిన పండితులూ అలాగే అంటున్నారు. సాధకులు అలాగే మాట్లాడుతున్నారు. సన్యాసులు కూడా అలాగే ఆలోచిస్తున్నారు. రోజూ అలవాటుగా మరచిపోయే విషయాల్లాగా, పరమాత్మను స్మరిస్తూనే ఉన్నాం. విస్మరిస్తూనే ఉన్నాం. అనాదిగా అంటిపెట్టుకొని వస్తున్న అనాచారాలు క్షణాల్లో పండుటాకులు రాలినట్లు రాలవ్ణ. దూదిముక్కల్లా దురదృష్టాలు గాలిలోకి ఎగిరిపోవ్ణ. క్షణక్షణాన్ని వినియోగించుకోవాలి. ప్రతిక్షణాన్ని పవిత్రంగా కాపాడు కోవాలి. బాహ్యంలో ఏది జరుగుతున్నా ఆంతర్యంలో స్మరణ సాగుతూ ఉండాలి. ఇష్టాయిష్టాలను ప్రక్కన పెట్టాలి.

# మెరిసే చర్మకాంతి కోసం

సౌందర్యాన్ని నిర్వచించినపుడు చర్మకాంతి ముందు వరుసలోనే ఉంటుంది. మెరుపులీనే చర్మం చూసే కళ్లను ఆకట్టుకుంటుంది. అంతేకాదు, వయసుని చెప్పే శారీరక లక్షణాల్లో కూడా చర్మానిదే ప్రథమస్థానం. యవ్వనవంతమైన చర్మం ఉన్నవారు తక్కువ వయసున్న వారిలా కనిపించడం అందరికీ తెలిసిన విషయమే. వయసు పెరుగుతున్న కొద్దీ చర్మకాంతి తగ్గుతుండటం సహజమే. పెదవుల పక్కన, కళ్ల దగ్గర, వెడమీద కనిపించే ముడతలు పెరుగు తున్న వయసుని చెబుతుంటాయి. ప్రత్యేకంగా వయసు కారణంగా చర్మంలో వచ్చే ఇలాంటి మార్పులను నిరోధించేందుకు ఆయా వయసులకు తగ్గ అవసరాలను బట్టి సౌందర్య ఉత్పత్తులు నేడు మార్కెట్‌లో దొరుకుతున్నాయి- అవేమిటో తెలుసుకుందాం.ఇలా వివిధ వయసుల్లో వచ్చే చర్మసమస్యలు నివారించేందుకు మూడు రకాలుగా సౌందర్య ఉత్పత్తులు దొరుకుతున్నాయి. ఒక రకంగా



చెప్పాలంటే అనారోగ్యానికి వాడే మందుల్లా ఇవి పెరిగే వయసు తెచ్చే మార్పుల నుంచి చర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడినవి. చర్మానికి సంబంధించిన పలు సమస్యల కోసం దొరికే ఎన్నో సౌందర్యసాధనాలు మనకు తెలుసు. అయితే అన్ని సౌందర్య సాధనాలు అంద రికీ ఒకేలా పనిచేయకపోవచ్చు. అందుకే చర్మతీరుని, రంగుని బట్టి వాడేందుకు వివిధ క్రీములు లోషన్లను ఆయా ఉత్పత్తిదారులు తయారుచేసి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఇదే తరహాలో ఇపుడు మరొక ప్రత్యేక పద్ధతిలో సౌందర్య సాధనాలు తయారవుతున్నాయి. వయసుల్లో తేడాలను బట్టి వచ్చే చర్మమార్పులను ఇవి తగ్గించగలుగుతాయి. ఒక రకంగా చెప్పాలంటే అనారోగ్యానికి వాడే మందుల్లా ఇవి పెరిగే వయసు తెచ్చే మార్పుల నుంచి చర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకంగా రూపొందిం చబడినవి. 30 ఏళ్ల లోపు మహిళల చర్మం సున్నితంగా ఉంటుంది. 30 ఏళ్లు దాటితే మొ హంలో వయసు పెరు గుతున్న చిహ్నాలు కన బడుతుంటాయి. నిదానంగా ముడతలు ప్రారంభమవుతాయి. చర్మం తీరుని బట్టి ఇవి కొందరిలో మరింత ఎక్కువగా ఉంటాయి. ఇక 50 ఏళ్ల వయసు దాటితే చర్మంలో మృతకణాలు, పిగ్మం టేష న్ మొదలైన సమస్య లు మొదలవుతాయి. సౌందర్య ఉత్పత్తులు దొరుకుతున్నాయి. సమయం లేని వారు వీటిని వాడవచ్చు.

# క్లెన్సర్ల వాడకంలో జాగ్రత్తలు


ఏ క్రీమ్ అప్లయి చేయాలన్నా ముందు ఫేస్‌వాష్ చేసుకుని అప్లయి చేస్తాం. అంతేకాదు ఎక్కడికైనా వెళ్లి ఇంటికి రాగానే ముఖం కడుక్కుంటాం. చికాకుగా వ్ణంటుంది. కనుక రిలాక్స్ అవడానికి వాష్ చేస్తాం. అలానే వాష్ చేయకుండా ఉంటే ముఖం నల్లమరకలు పడేలా కనిపిస్తుంది. అలా నల్లబడ్డాక బ్యూటీపార్లర్స్, క్రీములు చకచకా వాడేసి మరలా మామూలుగా ఉంటే ప్రయోజనం ఏమి ఉండదు. బైటకెళ్లి రాగానే ఎక్కడున్నా ఫేస్‌వాష్‌ను



మరచిపోవద్దు. ఇంట్లో అయితే వాష్‌బేసిన్ పక్కనే సబ్బు కూడా ఉంచండి. నాసిరకం సోప్ వాడకూడదు. ముఖం కడుక్కున్నప్పుడు టవల్‌తో రుద్దేయకుండా అద్దుతూ తుడుచుకోండి. క్లెన్సర్‌లు ఉపయోగించేవారు మంచి కంపెనీవే వాడండి. కనీసం ప్రతిరోజు ముఖం మూడు, నాలుగు నుండి సోప్ క్లెన్సర్‌లు ఉపయోగించటం వల్ల చర్మరక్షణకు, సౌందర్యానికి మంచిది. మంచి క్లెన్సర్ చర్మాన్ని మృదువుగా ఉంచటంతో పాటు మంట లాంటివి కలిగించదు. పొడిచర్మం గలవారికి క్రీమ్‌లాంటి క్లెన్సర్ కావాలి. పొడిచర్మం కలిగిన వారు నీటిలో కరిగిపోయే క్లెన్సర్ వాడటం మంచిది. వాష్ క్లాత్ బ్యాక్టీరియా కేంద్రంగా మారి పరోక్షంగా మొటిమలు తెప్పించేలా చేయగలవ్ణ అందుచేత జాగ్రత్త వహించాలి. అనవసరమైన సువాసనలు, నూనెలు కలిగి ఉండే క్లెన్సర్‌లు, క్రీములు కొనకండి. క్లెన్సర్ ఉపయోగించిన తరువాత చర్మం అయిల్‌గా గాని, పొడిగా గాని, పొరగా ఉన్నట్లుగాని అనిపించ కూడదు. బ్యూటీపార్లర్‌లో వాడే మాయిశ్చ రైజర్స్ కొన్నిరకాల రసాయనాలతో తయారుచేస్తారు. బ్యూటీషియన్స్‌కి ఏవి మంచివో, ఏవి హానిచేస్తాయో తెలుసు కాబట్టి సరైన నిర్ణయం తీసుకుంటారు. నీటికొరత కలిగించి మిమ్మల్ని మీ అందాన్ని డిస్ట్రబ్ చేసే సోడా, టీ, కాఫీ వంటి కెఫిన్ మోతాదు గల పానీయాలు మీ చర్మంపై చెడు ప్రభా వాన్ని చూపుతాయి. వీటివల్ల శరీరంలో నీటి పరిమాణం కరిగిపోతుంది.

# ఆధ్యాత్మికత వాస్తవరూపం ఏమిటి?

ఆధ్యాత్మిక ఉద్యమం 1936-1937 సంఎలోనే చాలా కొద్దిమంది సభ్యులతో సత్సంగంగా ఆరంభమై సర్వ ఆత్మలను ఒక దగ్గరకు చేర్చింది. నిరాఖారు జ్యోతిబిందు స్వరూపుడైన పరమాత్మ శివబాబా ఆజ్ఞానుసారం పరమపిత బ్రహ్మబాబా దీనిని ఆరంభించారని చెబుతారు. ప్రజాపిత బ్రహ్మబాబా పూర్వం దేశానికి స్వతంత్ర్యంరాని రోజులవి. భారతావని విదేశీ దాస్య సృంఖలాల విముక్తి కోసం ఉధృ తంగా ఉద్యమిస్తున్న రోజులవి. వైడూర్యాలు వ్యాపారం చేస్తూ కోట్లకు పడగలెత్తిన వ్యాపారి. వ్యాపారం పట్ల ఎంత శ్రద్ధాశక్తులు ఉన్నాయో, భక్తి విశ్వాసాలు, ఆచార సాంప్రదా యాలపట్ల, పూజాది కార్యక్రమా లపట్ల విశేష శ్రద్ధ కనబరిచేవారట. సకల అష్టఐశ్వరాలు, పంచభక్ష పర మాన్నాలు తినగలిగే స్థాయి అయినా కేవలం సాత్విక జీవనాన్ని అలవ రుచుకున్న సాధుశీల. నిరాడంబరుడు. బ్రహ్మబాబా అని అంటారు. 60వ ఒడిలో బడ్డ బ్రహ్మబాబాకు పరమపిత పరమాత్మ శివ్ణని ద్వారా అలౌకిక సాక్షాత్కారం లభించింది. ఆ సమయంలోనే భూతకాలంనాడు జరిగిన వినాశనంతోపాటు, భవిష్యత్, వర్తమాన కాలాదులను తన దివ్యజ్ఞాన నేత్రం ద్వారా చూడగలిగిన రాజర్షి బ్రహ్మ బాబా రాబోయే ప్రపంచం యొక్క రూపురేఖలు చూసినట్లు చెప్తారు నూతనయుగం ఆరంభానికి ముందే ఒక వినూత్న ఆధ్యాత్మిక ఉద్యమానికి శ్రీకారంచుట్టారు. ఎవరి ద్వారా ఐతే ఒకవర్గం బంధికా బడి, చిక్కుకున్నదో, వారి విముక్తి కోసమే వారిలో ఉన్న ఆత్మశక్తిని జాగృతం చేసేందుకు, యోగ విద్యద్వారా రాజయోగాన్నిలో శిక్షణ నిచ్చేందుకు సిద్ధం చేశారు. యోగం ద్వారా సిద్ధించే ఫలాన్ని తొలుత మాతలకు, కన్యలకు, చిన్నారులకు, వెనకబడ్డ వారికి, సంపన్నవర్గాలకు సైతం సరళతరమైన సాధన ప్రక్రియను అందించిన కృషీవలులు బ్రహ్మబాబా. ఈ క్రమంలో నూతన ప్రపంచమంటే సత్యయుగమని అది ప్రేమ, పవిత్రలతో కూడిన ప్రపంచమని అంటారు. ఈ ప్రపంచాన్ని ఆవిష్కరించేందుకు తన సరస్వాన్ని త్యాగం చేశారని అంటారు. ఉద్యమం ఆరంభించిన తొలినాళ్ళలోనే సవాళ్ళను ఎదుర్కోక తప్పలేదు. సవాళ్ళను ఎదుర్కొనేందుకు సంసిద్ధుడైన పరమపిత బ్రహ్మ అహింస ద్వారానే సమర్ధవంతంగా ఎదుర్కొవాలని నిర్ణయించారు. తద్వార దివ్యజ్ఞానాన్ని దివ్యత్వాన్ని పొందారు. అది అసాధారణం అద్భుతం, అద్వితీయ, అనిర్వచనీయమని అది మాటలకు అందని దివ్య అనుభూతిగా వర్ణిస్తారు బ్రహ్మకుమారీలు. అధ్యాత్మిక విప్లవానికి ఆధారం ఆధ్యాత్మకత ఆత్మసంబంధమైన అంశాలను విశ్లేషించడం ఆత్మికరసంబంధమైన, మౌలిక సూత్రాలద్వారా మాత్రమే ప్రపంచానికి ప్రేమభావన వసుదైక కుటుంబ భావనను ప్రపంచ మానవాళికి అందించిన ఆధ్యాత్మికవేత్త ప్రజాపిత బ్రహ్మ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ స్థాపన జరిగిందని విశ్లేషకుల అభిప్రాయం. ఆధ్యాత్మికత, ఆత్మికభావన అన్న పదాలు భారతదేశానికి కొత్తకాదు. వాస్తవానికి ఆధ్యాత్మికత వాస్తవరూపం ఏమిటి? వ్యక్తిమనసు, మాటకర్మ, తనువ్ణ, ధనం. శ్వాస సమయం, శక్తిద్వారా మార్చే ప్రతిఫ లాన్ని వ్యక్తికి, వ్యవస్థను సమాజాన్ని కళ్యాణకారకం కాగలదన్నది బ్రహ్మబాబా ప్రగాఢమైన విశ్వాసం. ఉదా:- మొత్తం శరీరంపై దృష్టిపెట్టనిదే సమస్యను తెలుసుకోలేం. సమస్యను తెలుసుకోకుండా వైద్యం చేయడం సాధ్యమా? సమస్య మూలాన్ని కనుక్కున్నప్పుడే, సమస్యా త్మకభాగాన్ని తొలగించగలం, అతికించ గలం. సాధ్యంకా నపుడు విడిచిపెట్టడం తప్ప మరోమార్గం లేదు. ప్రజాపిత బ్రహ్మబాబా ప్రపంచంలోని ప్రతి ఒకవ్యక్తిలో సంపూ ర్ణమైన శాంతిని పవిత్రతను పావనమైన ఉన్నతమైన సద్గుణాలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించేందుకు తాను ఒక అద్భుతమైన మానవీయమూర్తిగా చేసిన కృషి శ్లాఘనీయం. సవ్యమైన ఈశ్వరీయజ్ఞానం, సహజరాజయోగాన్ని పునర్జీవింప చేయడం ద్వారా కామ, క్రోధ, లోభ, మోహ అహంకారం వంటి వికారాలను ఇంద్రియ నిగ్రహంద్వారా జయించే సులభమైన మార్గం తెలియచేశారు.




# మెగాస్టార్ ఐటం సాంగ్ లో కాక పుట్టించే కన్నడ బ్యూటీ!



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న 156వ చిత్రం 'విశ్వంభర' చిత్రీకరణ పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాలో అదిరి పోయే ఐటం సాంగ్ కూడా ఉంటుందన్న విషయం బయటకు వచ్చింది. ఈ పాట కోసం ఐటం స్పెషలిస్ట్ భీమ్స్ నే రంగంలోకి దించుతున్నారు. సినిమా మొత్తానికి సంగీతం అందించిన కీరవాణిని పక్కనబెట్టి మరీ భీమ్స్ ని ఎంపిక చేసారు. మాస్ ఐటం పాటలతో యువతలో క్రేజీగా మారడంతో చిరంజీవి రిక్వెస్ట్ మేరకు భీమ్స్ సీనలోకి వచ్చాడు. అంటే ఐటం పాటను ఏ రేంజ్ లో ప్లాన్ చేస్తున్నారో? ఈ ఒక్క సందర్భమే చెబుతుంది. మరి చిరుకు జోడీగా ఆడిపాడే ఐటం బ్యూటీ ఎవరు? అంటే కన్నడ సంచలనం నిశ్వికా నాయుడు పేరు తెరపైకి వచ్చింది. నిశ్వి కా ఎంట్రీ గనుక ఖరారైతే ఐటం సాంగ్ పీక్స్ లోనే ఉంటుంది. నిశ్వికా ఐటం పాటలకు సర్పెక్ట్ ఛాయిస్. ఆ మధ్య ప్రభుదేవాతో కలిసి 'హితలకా కరిబయడా మావ' అంటూ సోషల్ మీడియాను ఏ రేంజ్ లో ఊపిందో చెప్పాల్సిన పనిలేదు. అమ్మడి అందం..అభినయం పాటను పీక్స్ చేర్చాయి. ప్రభుదేవాతో పోటీ పడి మరీ డాన్సు చేసింది. ఇండియన్ మైఖేల్ జాక్సన్ కే డాన్సులో చెమటలు పట్టించినంత పని చేసిం ది. అలాంటి క్రేజీ బ్యూటీని చిరంజీవికి జోడీగా ఐటం పాటకు పరిశీలించడం అన్నది ఆసక్తికరంగా మారింది. నిశ్వికా ఎంట్రీ ఖరారైతే పాటలపై అంచనాలు పీక్స్ కి చేరుతాయి. మెగాస్టార్ తో ఐటం పాట అంటే ఆ రేంజ్ లోనే ఉ ండాలి. భీమ్స్ మాంచ్ బీటున్న సాంగ్ కంపోజ్ చేస్తే వేరే లెవల్లో ఉంటుంది. ప్రస్తుతం నిశ్వికా నాయుడు కన్నడలో బిజీగా ఉంది. తెలుగు సినిమా అవకాశాల కోసం చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆ ఛాన్స్ ఇప్పుడొచ్చింది.



# కాజల్ డేరింగ్ స్టెప్




లక్ష్మీ కళ్యాణంతో కెరీర్ ను స్టార్ట్ చేసిన కాజల్ ఆ తర్వాత చందమామ సినిమాతో మంచి పేరు తెచ్చుకుంది. చందమామ తర్వాత కాజల్ కు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ఇక అమ్మడు కెరీర్లో వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తెలుగు, తమిళ, హిందీలోని స్టార్ హీరోలతో కలిసి నటించిన కాజల్ కొన్నేళ్ల పాటూ సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన ప్రియుడు గౌతమ్ కిచ్లుని పెళ్లి చేసుకుని, ఓ బాబుకి జన్మనిచ్చి కొంత కాలం పాటూ సినిమాల నుంచి బ్రేక్ తీసుకుంది కాజల్. ఇప్పుడు మళ్లీ వరుస సినిమాలను లైన్ లో పెట్టి ఎలాగైనా మళ్లీ బిజీ అవాలని చూస్తోన్న కాజల్ కు రీఎంట్రీ తర్వాత ఊహించిన బ్రేక్ అయితే దక్కలేదు. భగవంత్ కేసరి రూపంలో మంచి హిట్ దక్కినా ఆ సినిమా క్రెడిట్ అంతా బాలయ్య, అనిల్ ఖాతాలోనే పడింది. దీంతో అమ్మడు ఈసారి కేవలం కథలను వింటూ అందులో నటిస్తే సరిపోదని, ఏకంగా మెగా ఫోన్ పట్టడానికి రెడీ అయింది. అందరినీ ఆశ్చర్యపరుస్తూ కాజల్ డైరెక్టర్ గా మారడానికి రెడీ అవుతుందని సమాచారం. డైరెక్టర్ అవడమే కాకుండా ఆ సినిమాలో తానే ప్రధాన పాత్ర పోషించనుందని తెలుస్తోంది. సైలెంట్ గా మొదలైన ఈ ప్రచారం ఇప్పుడు బాగా ఊపందుకుంది. త్వరలోనే కాజల్ ఓ బోల్డ్ రోల్ ను చేసే అవకాశముందని ఇండస్ట్రీలో వార్తలొస్తున్నాయి. ఈ విషయంపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాకపోయినప్పటికీ కాజల్ త్వరలోనే ఆ పాత్రను చేసి సైలెన్స్ ను బ్రేక్ చేయాలని చూస్తున్నట్టు సమాచారం. ఇన్నేళ్లు ఇండస్ట్రీలో ఉండి ఎంతో నేర్చుకున్న తాను డైరెక్టర్ గా మారి అందరినీ మెప్పించాలని కాజల్ తన సన్నిహితులతో అన్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే చందమామ మెగాఫోన్ ను పట్టబోతుందని అంటున్నారు. ఏదేమైనా కాజల్ ఇప్పుడు డైరెక్టర్ గా మారడమనేది డేరింగ్ స్టెప్పే. అయితే డైరెక్టర్ గా మారే క్రమంలో కాజల్ మిగిలిన సినిమాలను పక్కన పెడుతుందా అంటే లేదు. నటిగా కూడా కాజల్ పలు సినిమాలతో బిజీగా ఉ ంది. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన కన్నప్ప సినిమాలో కాజల్ పార్వతి దేవీగా కనిపించనుండగా ఆ సినిమా జూన్ 27న రిలీజ్ కానుంది. ఇది కాకుండా కమల్ హాసన్ తో ఇండియన్3 తో పాటూ రామాయణం లో కూడా కాజల్ కీలక పాత్రలో కనిపించబోతుంది.

# ఆ సినిమా కోసం చెల్లిని రికమండ్ చేస్తోందా?



'డాన్' ఫ్రాంచైజీ నుంచి 'డాన్ 3' కి రంగం సిద్దమవుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇందులో హీరోగా రణవీర్ సింగ్ ఫైనల్ అయ్యాడు. హీరోయిన్ గా తొలుత కియారా అద్వాణీని తీసుకున్నా? ఆమె ఎగ్జిట్ అవ్వ డంతో ఆ స్థానంలో కృతిసనన్ భర్తీ చేస్తోంది. అయితే ఇదే సినిమాలో సెకెండ్ లీడ్ కూడా ఉ ందిట. ఆ పాత్ర కోసం తన సోదరి నుపుర్ సనన్ తీసుకోవాల్సిందిగా కోరుతుందిట. ఈ మాట నేరుగా కృతి డైరెక్టర్ కి చెప్ప కుండా రణవీర్ సింగ్ ద్వారా విషయం ఫర్హాన్ అక్తర్ చెవిన వేసిందిట. దీంతో పర్హాన్ కూడా ఆలోచించి చెబుతానన్నాడుట. నుపుర్ ను గనుక ఎంపిక చేస్తే ఇండస్ట్రీలో రికమం డీషన్లు పనిచేస్తున్నట్లే. సాధారణంగా ఇలాంటి రికమండీషన్లు ఎవరూ చేయరు. డైరెక్టర్ హీరోయిన్ల ఎంపిక విషయంలో ఏమాత్రం రాజీ పడరు. తాను రాసుకున్న పాత్రకు ఎవరైతే సెట్ అవుతారో వాళ్లనే తీసుకుం టారు. చిన్న చిన్న పాత్రల విషయంలో రాజీ పడే అవకాశం ఉంటుందేమో గానీ నాయికల పాత్రల విషయంలో కాంప్రమైజ్ ఉండదు. మరి పర్హాన్ అక్తర్ గనుక 'డాన్ 3' సెకెండ్ లీడ్ కి నుపుర్ సనన్ ని ఎంపిక చేస్తే ఆమె పంట పండినట్లే. బాలీవుడ్ లో సరైన ఛాన్సుల కోసం నుపుర్ చాలా కాలంగా పోరాటం చేస్తుంది. కానీ ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదు. దీంతో ఇన్ స్టాకే పరిమితమవుతుంది. హిందీలో ఒక్క సినిమా మాత్రమే చేసింది. పలు టీవీ షోలు..మ్యూజిక్ వీడియోలు చేసింది. ఈ అమ్మడు తెలుగు తెరకు పరిచయమే. మాస్ రాజా రవితేజ హీరోగా నటించిన 'టైగర్ నాగేశ్వరరావు' లో నటించింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో నుపుర్ ఎఫెర్ట్ కూడా వృద్ధా అయింది. దీంతో తెలుగులో అవకాశాలు రాలేదు. ఇన్ స్టాలో మాత్రం యాక్టివ్ గా ఉంటుంది . హాట్ హాట్ ఫోటోలతో ఎటాక్ చేస్తుంటుంది. అప్పుడుప్పుడు అక్క కృతి సనన్ కూడా తోడవుతుంది.

# హిట్ ఇచ్చిన డైరెక్టర్ తో చైతూ ల్యాండ్‌మార్క్ మూవీ



గత కొన్ని సినిమాలుగా సరైన హిట్ లేక ఇబ్బంది పడుతున్న అక్కినేని నాగచైతన్య తండేల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుని సాలిడ్ కంబ్యాక్ ఇచ్చాడు. తండేల్ సక్సెస్ ఇచ్చిన జోష్ లో ప్రస్తుతం నాగ చైతన్య విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. చైతన్య కెరీర్లో 24వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. విరూపాక్ష లాగానే ఈ సినిమా కూడా మైథలాజికల్ థ్రిల్లర్ గానే రూపొందుతుంది. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా కోసం మేకర్స్ వృష కర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోలో వేసిన ఓ భారీ సెట్ లో జరుగుతోంది. ఈ సినిమా సెట్స్ పై ఉండగానే నాగ చైతన్య తన ల్యాండ్ మార్క్ మూవీ అయిన 25వ సినిమా కోసం రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆల్రెడీ డైరెక్టర్ శివ నిర్వాణ చెప్పిన కథ నచ్చి, ఆ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు చైతూ. రెండేళ్ల నుంచి వీరిద్దరి మధ్య ఓ ప్రాజెక్టు చేయాలని డిస్కషన్స్ జరుగుతుండగా, శివ నిర్వాణతో తన 25వ సినిమాను చేస్తే బావుంటుందని చైతూ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కాంబినేషన్ లో రాబోతున్న సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుండగా, ఆల్రెడీ చైతన్యకు, శివ నిర్వాణకు ఈ సినిమా కోసం అడ్వాన్సులు కూడా అందాయని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా కోసం శివ నిర్వాణ డైలాగ్ వెర్షన్ ను రెడీ చేస్తున్నాడట. కాగా గతంలో శివ నిర్వాణ నాగ చైతన్యతో కలిసి మజిలీ అనే సినిమా చేయగా, ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే. మజిలీ తర్వాత శివ నిర్వాణ రెండు సినిమాలు చేశాడు. నాని తో టక్ జగదీష్ చేయగా ఆ సినిమా మంచి అంచనాలతో వచ్చి డిజాస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేస్తే ఆ సినిమా కూడా అంచనాలను అందుకోలేకపోయింది. దీంతో ఇప్పుడు తనకు మజిలీ లాంటి హిట్ ఇచ్చిన చైతన్యతో సినిమా చేసి ఎలాగైనా హిట్ అందుకోవాలని చూస్తున్నాడు శివ. ఈ మూవీని కూడా శివ ఫీల్‌గుడ్ ఎమోషన్స్, యాక్షన్ ను కలిపి తెరకెక్కించనున్నాడని తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఈ ఏడాది ఆఖర్లో సినిమా సెట్స్ పైకి వెళ్లే ఛాన్సుంది







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**